ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, డిసెంబర్ 28, 2025 | సంపుటి - 22 | సంచిక 96 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ఆన్‌లైన్ గేమ్స్‌కి మరొకరు బలి

### డబ్బులు పోగొట్టుకోవడంతో ఆత్మహత్య

2

**మేడ్చల్,డిసెంబరు27 (నినాదం):**

జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువ కుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకు న్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారం టూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్ప డ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడ కు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

### అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిక

2



**సిద్దిపేట,డిసెంబరు27 (నినాదం):**

సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కు బిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధి కారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

6

## నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

### వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక



**న్యూఢిల్లీ,డిసెంబర్27(నినాదం):**

మీడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవు తుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది.

6




## పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

### పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు

### కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్27(నినాదం):**

కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు.

## తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

### టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు



6

**తిరుపతి,డిసెంబర్27(నినాదం):**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా కలం కవాతు

### తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనలు

## కదం తొక్కిన తెలంగాణ జర్నలిస్టులు

### జర్నలిస్టుల హక్కులకోసం రోడ్డెక్కిన TUWJ, TJF

- 33 జిల్లాల కలెక్టరు కార్యాలయాల ముట్టడి
- తమ గుర్తింపును రద్దు చేయడం పై భగ్గుమన్న తెలంగాణ డెస్క్ జర్నలిస్టులు
- డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ రద్దు చేయడం పై ధర్నాలు నిరసనలు
- తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు
- ఒకే జర్నలిస్టు ఒకే గుర్తింపు కార్డు కావాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన TUWJ, TJF
- నిరాకరించిన పోలీసులు - కార్యాలయం ముట్టడి - సంఘం నేతల అరెస్టు..
- ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలింపు..
- మండిపడ్డ TUWJ అధ్యక్షుడు అల్లం నారాయణ - జర్నలిస్టుల అరెస్టులను ఖండన




**హైదరాబాద్,డిసెంబర్27(నినాదం):**

"తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు".. అనే నినాదంతో ఉద్యమం చేసి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు రద్దు చేయడం పట్ల తెలంగాణ జర్నలిస్ట్ సమాజం ఆందోళన వ్యక్తం చేసింది. కొత్త జీవో 252 పేరుతో ఆక్రిడే షన్లను కుదించడం, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను నిరాక రించడం పట్ల జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న కార్డులను రద్దుచేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ – టి జె ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళనకు దిగారు.



2




## కూల్చివేత వివాదం.. రగులుతున్న రామగుండం



నిరసన దీక్ష లో బాధిత కుటుంబం



- జెఏసీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన
- నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో భారీ ర్యాలీ
- 'ఖని'లో ముదురుతున్న కూల్చివేతల వివాదం
- ఏడో రోజుకి చేరిన లలిత కుటుంబం నిరసన దీక్ష





**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):**

పెద్దపల్లి జిల్లా రామగుండంలో న్యాయం కోసం ఓ కుటుంబం తలపెట్టిన నిరసన దీక్ష నిప్పురవ్వలా రగులుతోంది. కాంగ్రెస్ మినహా వివిధ పార్టీల నేతలు, ఆయా రంగాల ప్రముఖులు రెండురోజుల క్రితం సేవ్ రామగుండం పేరుతో జేఏసీ గా ఏర్పడి సదరు కుటుంబానికి అండగా నిలిచారు. ఇందులో భాగంగా శనివారం పెద్ద ఎత్తున భారీ ర్యాలీ తీసి మౌనప్రదర్శన నిర్వహించారు. కాగా తన ఇంటిని అక్రమం గా కూల్చివేశారంటూ సిరిశెట్టి మల్లేష్ కు టుంబ సభ్యులతో కలిసి ప్రధాన చౌరస్తాలో టెంట్ వేసి నిరసన దీక్ష చేపట్టారు. ఇది 7 వ రోజుకు చేరుకోగా,బాధిత కుటుంబం వారి సానుభూతి దారులతో కలిసి శనివారం సైతం దీక్షను కొనసాగించారు. ముప్పై ఏళ్లుగా కాయాకష్టం చేసుకుని కట్టుకున్న ఇంటిని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవటంతో పాటు అదేచోట తమకు మళ్లీ ఇళ్లు కట్టించాలని డిమాండ్ చేస్తు న్నారు. లేదంటే ఆ కుటుంబం ఆమరణదీక్షకయినా సిద్ధమవుతామని స్పష్టంచే స్తున్నారు. ర్యాలీ ప్రధాన చౌరస్తా నుంచి కళ్యాణ్‌నగర్, లక్ష్మీనగర్ మీదుగా దీక్షా స్థలం వరకు సాగింది. ఈ కార్యక్రమాల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,బీఆర్ ఎస్ రాష్ట్ర నేత కౌశిక హరి,కౌశిక లత,బీజేపీ నేతలు కందుల సంధ్యారాణి,కొండపర్తి సంజీవ్,సోమా రపు లావణ్య తదితరులతోపాటు నియోజకవ ర్గంలోని ఆయా రంగాల ప్రముఖులు,సామాజిక వాదులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ వల్లే తొక్కిసలాట

- ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో
- 23మందిపై అభియోగాలు..
- ఎ11గా నటుడు అల్లు అర్జున్

2 సినిమా



*సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు.*

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు

2

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో

### రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం • మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

*"గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టు కుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.*

**నేలకొండపల్లి, ఏదులాపురం, డిసెంబర్27(నినాదం):**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభిం చారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారు లకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

### ఏప్రిల్ లో రెండో విడత

సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు.



### వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

రూ. 45 కోట్లతో సమీకృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన

## అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

## అల్లు అర్జున్ వల్లే తొక్కిసలాట

**హైదరాబాద్,డిసెంబర్27(నినాదం):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ–11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప–2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప–2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

**ఏటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..**
**రంగంలోకి దిగిన పోలీసులు..**
**దర్యాప్తు ముమ్మరం**

**నిజామాబాద్,డిసెంబర్27(నినాదం):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జ్ సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జ్ సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు

**రెండున్నర లక్షలకు చేరిన కిలో వెండి**

**హైదరాబాద్, నినాదం:**

వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగాయి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా కలం కవాతు







**మొదటిపేజీ తరువాయి**

జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు రంగంలోకి దిగిన తెలంగాణ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె – టి జె ఎఫ్.. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో కలం కవాతు నిర్వహించి, కలెక్టరేట్లను ముట్టడించారు. తొలుత అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలనే రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు, ఆయా జిల్లాల జర్నలిస్ట్ సంఘాల నేతలు కలెక్టర్ కార్యాలయాలు చేరుకున్నారు... కాగా అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు, వారిని నిర్బంధించి జర్నలిస్టుల ప్రజాస్వామిక హక్కులను స్వేచ్ఛను అడ్డుకున్నారు. దాంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన టియుడబ్ల్యూజే రాష్ట్ర నేతలను పోలీసులు లోపలికి అనుమతించకపోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.టి యు డబ్ల్యూ జే ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో జర్నలిస్టులు హైదరాబాద్ కలెక్టరు కార్యాలయం చేరుకున్నరు. వారిని పోలీసులు అనుమతించలేదు. తమ భావ ప్రకటనను, ప్రజాస్వామిక పద్ధతులలో వినతి పత్రాన్ని ఇవ్వడానికి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, కలెక్టర్ కార్యాలయం ఎదుట మారుతి సాగర్ నాయకత్వంలో జర్నలిస్టులు బైటాయించారు. తమను కలెక్టర్ కార్యాలయం లోపలికి అనుమతించాలని డిమాండ్ చేశారు. అయినా పోలీసులు మొండివైఖరితో నిరాకరించడంతో అక్కడే శాంతియుత పద్ధతులలో నినాదాలు చేశారు. " జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను రద్దు చేస్తారా.. సిగ్గు సిగ్గు..". ' వీ వాంట్ జస్టిస్.' "252 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి".. అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంలో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. తమ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని వాదించిన సంఘం నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా..." తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు".. "తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకునేందుకు పోరాడుదాం పోరాడుదాం".. "జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ.. నినాదాలు మిన్నంటాయి. జర్నలిస్టుల సంఘ నేతలు, మారుతి సాగర్, రమేష్ హజారి, రమణ కుమార్, యోగానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్, నవీన్ కుమార్, బాబూరావు, తదితరుల అక్రమ అరెస్టులను సంఘం అధ్యక్షుడు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తీవ్రంగా ఖండించారు. కొత్త జీవో పేరుతో జర్నలిస్టుల ఆక్రిడేషన్ లను కోత పెట్టడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత పద్ధతిలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన TUWJ TJF నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని అధ్యక్షులు అల్లం నారాయణ.. తప్పుబట్టారు. జర్నలిస్టులను అరెస్టు చేయడం దుర్మార్గమని, ఇటువంటి చర్యలు మానుకోకపోతే జర్నలిస్టులు పోరాటాన్నీ మరింత ఉదృతం చేస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి అరెస్టయిన సంఘం నేతలను పరామర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులకు తీసుకున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. 42 కోట్ల నిధి జర్నలిస్టుల నిధి ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి కేసీఆర్ హయాంలో పెద్దపీట వేశారని, కొత్త ప్రభుత్వం అంతకంటే మెరుగైన కార్యక్రమాలు తీసుకుంటే సంతోషిస్తామని అది కాకుండా జర్నలిస్టుల ఉన్న గుర్తింపుని రద్దు చేస్తామంటే చూస్తూ ఊరుకోపోమన్నారు.

**252 జీవో ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.**

ఇప్పటికైనా ముఖ్యమంత్రి , ఆ శాఖ మంత్రి, వాస్తవాలు తెలుసుకొని జారీ చేసిన 252 జీవోను ఉపసంహరించుకోవాలని, అందులోని అసంబద్ధమైన అంశాలు, లోప భూయిష్టమైన విధానాలను సవరించుకోవాలని డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులను రెండవ శ్రేణి పౌరులుగా చిత్రీకరిస్తూ విడుదల చేసిన జీవోను ఎట్టి పరిస్థితులను ఒప్పుకోమన్నారు. నాడు తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టులందరినీ సమానంగా గౌరవించి, అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించిన కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన జీవో 239 స్ఫూర్తిని కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జీవోలో ఉన్న లోపాలను మీడియాకు ప్రస్తావించిన అల్లం నారాయణ గారు, పాత 239 జీవో తీసుకురావడంలో రామచంద్రమూర్తి కమిటీదే కీలక పాత్ర అని చెప్పారు. నాటి ఆ కమిటీలో నేడు 252 జీవో కు కారణమైన ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఇంకా వారి సంఘాల నేతలు కూడా భాగస్వాములుగా ఉన్నారని అన్నారు. ఆనాడు మాట్లాడని వాళ్ళు ఈనాడు తప్పులు పట్టడం ఎంతవరకు సబబు అని అల్లం నారాయణ ప్రశ్నించారు. తెలంగాణ డెస్క్ జర్నలిస్టులు తమ హక్కుగా కొట్లాడి సాధించుకున్న అక్రిడేషన్ కార్డును రద్దు చేయడం అంటే, అది వారి గుర్తింపును, ఆత్మగౌరవాన్ని రద్దు చేయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం 252 జీవో పట్ల పునరాలోచన చేయకపోతే, భవిష్యత్తులో టీయూడబ్ల్యూజే ఉద్యమ కార్యాచరణ ఉధృతం చేస్తుందని ప్రకటించారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ... కొత్తగా తెచ్చిన 252 జీవోలో జర్నలిస్టులకు అవకాశాలు పెంచాలి తప్ప కుదించడం ఏంటని ప్రశ్నించారు. పెద్ద పేపర్లు మీడియం పేపర్లు ఇంకా వార్తా సేకరణలో కీలక భాగస్వాములైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు కుదించడం అంటే వార్తా సేకరణను అడుక్కోవడమేనన్నారు. తద్వారా పత్రికా స్వేచ్ఛను హరించడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి తమ చేసిన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు.

డెస్క్ జర్నలిస్టుల పట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వైఖరిని మారుతి సాగర్ దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమం చేసిన జర్నలిస్టులను మీరు పగబట్టడం న్యాయం కాదన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలను సవరించకపోతే, తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారి మాట్లాడుతూ... అక్రిడేషన్ కార్డు అంటే జర్నలిస్టులో ఆత్మగౌరవాన్ని గుర్తించడమేనని అన్నారు. ఉన్న గుర్తింపు కార్డును ఊడగొట్టడం అంటే జర్నలిస్టులను గుర్తించ నిరాకరించడమేనని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టులను గుర్తింపును రద్దు చేయడమేనా నేటి ప్రజాపాలన విధానం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏడవ ప్రజాస్వామిక హక్కును కాపాడుదామని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఏడిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షించమని కోరితే రాజకీయం చేస్తున్నారని., ఎదురు దాడి చేయడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా బేశజాలకు పోకుండా జరిగిన పొరపాటును సరిదిద్దాలన్నారు. జర్నలిస్టుల మనోగతాలను అర్థం చేసుకొని, పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు రుద్దకుండా,బాధ్యతాయుతంగా ఆలోచన చేసి జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకుండా వారిని కించపరచకుండా వారి హక్కులను కాపాడాలని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ఖజానాకు వాటిల్లే కోట్ల రూపాయల నష్టం ఏమీ లేదని హజారీ స్పష్టం చేశారు. అక్రిడేషన్ కార్డు ఇవ్వడం ద్వారా జర్నలిస్టులకు వచ్చే లక్షల రూపాయల కాంట్రాక్టులు ఏమి ఉండవని, ప్రభుత్వం కొండమీద కోతిని తీసుకొచ్చి ఇవ్వాల్సిన అవసరం ఉండదని ఎద్దేవా చేశారు. రేషన్ కార్డు ద్వారా తమ కుటుంబాలకు ఒక భరోసా లభిస్తుందని ఉన్న అక్రిడేషన్ తీసేస్తే జర్నలిస్టులు అభద్రతాభావములో పడిపోయి భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతారని, ఇది మంచి పరిణామం కాదన్నారు. ఏదైనా సంక్షేమ పథకం వస్తే అందుతుందేమో అని ఆశ తప్ప వేరే ఏమీ ఒరిగేది లేదన్నారు. ప్రభుత్వాలకు ఖర్చు లేని గుర్తింపునివ్వడానికి సమస్య ఏమిటో అర్థం కావట్లేదని హజారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమణ కుమార్ మాట్లాడుతూ... మారిన కాలమాన పరిస్థితులలో ఫీల్డ్ జర్నలిస్టు డెస్క్ జర్నలిస్టు వారి వృత్తులు అటు ఇటుగా మారుతా ఉంటాయని తెలిపారు. యాజమాన్యాలు ఒక జర్నలిస్టును ఏ విధంగానైనా వినియోగించుకునే పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఇటువంటి పరిస్థితులలో జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించడం సరికాదన్నారు.

ఫీల్డ్ జర్నలిస్టు అని ఇంకొక అ డెస్క్ జర్నలిస్టు అని నిర్ధారించడం వలన వార్తా సేకరణ లో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. కోశాధికారి యోగానందం ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు వారి భాస్కర్ మాట్లాడుతూ....ప్రభుత్వ జర్నలిస్టు వ్యతిరేక విధానాలక పై తీవ్రంగా విమర్శ చేశారు. జర్నలిస్టుల మీద కుట్రలను ఇకనైనా స్వస్తి పలికాలని ఎదుటి సంఘానికి హితవు పలికారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు అడిగితే రాజకీయాలు చేస్తున్నానని సరికాదని మొదటి నుంచి పత్రికా రంగంలో రాజకీయాలు చేస్తున్నది ఎవరు అందరికీ తెలుసునని, మీడియా రాజకీయాలు చేస్తున్నది అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాత్రమేనని యోగానంద స్పష్టం చేశారు

**33 జిల్లాలలో మారుమోగిన కలం కవాతు :**

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సమన్వయం చేసి, రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టులు... తమ అస్తిత్వ పరిరక్షణ కోసం, తమ గుర్తింపు కోసం మరో పోరాటానికి దిగడం నేటి ప్రజా పాలన దుస్థితిని తెలియజేస్తున్నది. అందరి హక్కుల కోసం, సంక్షేమం కోసం వార్తలు రాసే జర్నలిస్టు తమ హక్కులను రక్షించడం కోసం రోడ్డు ఎక్కాల్సి రావడం బాధాకరం. అక్రిడేషన్ పాలసీ పేరుతో రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 వివాదాస్పదమైంది. డెస్క్ జర్నలిస్టుల అక్రిడేషన్ గుర్తింపును రద్దు చేయడంతో పాటు సగానికి సగం జర్నలిస్టు గుర్తింపు కార్డులను తొలగించడం వంటి అనేక లోపాలతో 252 జీవోలో పొందుపరచడం వల్ల జర్నలిస్టు సమాజానికి శాశ్వత నష్టం కలుగుతుందని గుర్తించారు.

ముఖ్యంగా జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నూతన జీవో అనేక రకాలుగా తమ హక్కులను హరించి వేస్తున్నదనే ఆవేదనతో రాష్ట్రవ్యాప్తంగా తమ డిమాండ్లను వినిపించడానికి రోడ్డెక్కారు.

రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు, అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపుమేరకు, ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ సూచనతో...
33 జిల్లాల జర్నలిస్టులు ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రం అందించారు.
ఈ సందర్భంగా అనేక చోట్ల పోలీసులు అత్యుత్సాహం తో జర్నలిస్టులను అరెస్టు చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయడంతో తెలంగాణ సమాజం ఒకసారిగా అప్రమత్తమైంది జర్నలిస్టుల అరెస్టులను ఖండిస్తూ పలువురు ప్రజాస్వామికవాదులు మేధావులు రాజకీయ నాయకులు అన్ని వర్గాల వారు ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. తమ హక్కులను కాపాడుకోవడానికి తెలంగాణ ఈనెల వర్కింగ్ జర్నలిస్టుల సంఘమా ఆధ్వర్యంలో ఉద్యమ స్ఫూర్తితో శనివారం నాటి కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు



**మొదటిపేజీ తరువాయి**

"వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

నిరంతరాయంగా సంక్షేమ పథకాలు

మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు**

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ్ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇల్లు నిర్మించుకునే వారు పునాది దశ నుంచి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అంచెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడక్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమారు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కేవలం 8 నుండి 9 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వస్త్రధారణపై మాట్లాడొద్దు



మహిళలు ఏ దుస్తులు ధరించాలనే విషయంపై ఎవరికీ సూచనలు చేసే హక్కు లేదని స్పష్టం చేస్తూ, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను రాజకీయ నాయకుడిగా గానీ, సినిమా ఇండిస్ట్రీకి చెందిన నటుడిగా గానీ కాకుండా, ఒక సామాన్య పౌరుడిగా ఈ అంశంపై మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల మహిళల దుస్తులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో ప్రమాదకరమైన ఆలోచనలకు దారి తీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శివాజీ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇవి మోరల్ పోలీసింగ్‌కు దారితీసే మాటలని, ఇలాంటి ఆలోచనలు సమాజానికి హానికరమని అన్నారు. 'ఆడపిల్ల ఎలా ఉండాలి, ఏ దుస్తులు వేసుకోవాలి, ఎలా మాట్లాడాలి అన్నదానిపై ప్రతి ఒక్కరూ తీర్పులు చెప్పడం మానాలి. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. మహిళల స్వేచ్ఛను కట్టడి చేసే హక్కు ఎవరికీ లేదు' అని నాగబాబు వ్యాఖ్యానించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలో చెప్పే అధికారం పురుషులకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని సమర్థించే మహిళలను చూసి తనకు బాధ కలుగుతుందని కూడా చెప్పారు. సమాజం ఏమనుకుంటుందో, భర్త ఏమనుకుంటాడో అన్న భయంతో కొందరు మహిళలు కూడా ఈ మోరల్ పోలీసింగ్‌కు మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్ కాలానుగుణంగా మారుతుందన్న నాగబాబు.. మహిళల దుస్తులను బట్టి వారి క్యారెక్టర్‌ను అంచనా వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు తానూ ఇలాంటి ఆలోచనలతోనే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, కానీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. 'నాకేం హక్కు ఉంది మహిళల గురించి తీర్పులు చెప్పడానికి ?' అని తాను తనను తానే ప్రశ్నించుకున్నానని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వారి దుస్తుల వల్ల కాదని, అది పూర్తిగా పురుషుల క్రూరత్వం, పశుబుద్ధి వల్లేనని నాగబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతమంది పురుషులు మహిళలను విలాస వస్తువుల్లా చూస్తున్నారని, అలాంటి ఆలోచనలు ఉన్నవారికి మహిళ ఏ దుస్తులు వేసుకున్నా తేడా ఉండదని అన్నారు. సమస్య మహిళల దుస్తుల్లో కాదని, మగవారి ఆలోచనల్లో ఉందని స్పష్టం చేశారు.ప్పటి సమాజం ఇంకా మహిళలను పూర్తిగా రక్షించే స్థాయికి చేరలేదని నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు తమ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. అయితే దీన్ని మహిళలపై భారం వేయడంగా చూడకూడదని, ప్రభుత్వాలు సరైన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయనే నిజాన్ని గుర్తించాలన్నారు.మనం ప్రస్తుతం ఏఐ జనరేషన్‌లో ఉన్నామని, అయినా మహిళలపై పాతకాలపు ఆలోచనలతో మాట్లాడే పురుషుల మనస్తత్వాన్ని ఇకనైనా ఖండించాలని నాగబాబు పిలుపునిచ్చారు. 'ఆడవారిని అవమానించిన ఏ మగవాడు చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. ద్రౌపదిని అవమానించిన కౌరవుల గతి మనందరికీ తెలుసు'అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ విషయాలపై మాట్లాడితే విమర్శలు వస్తాయని తెలిసినా, మౌనంగా ఉండటం తప్పేనని నాగబాబు చెప్పారు. మహిళల స్వేచ్ఛను హరించే మాటలు మాట్లాడటం నేరమని, అలాంటి ఆలోచనలను సమర్థించడం కూడా అంతే ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళలు ఇకనైనా ప్రశ్నించాలని, మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొత్తానికి.. మహిళల వస్త్రధారణపై శివాజీ వ్యాఖ్యలకు ప్రతిగా నాగబాబు చేసిన ఈ ఘాటైన వ్యాఖ్యలు సమాజంలో జరుగుతున్న మోరల్ పోలీసింగ్, లింగ వివక్షపై మరోసారి పెద్ద చర్చను తెరపైకి తెచ్చాయి. మహిళల స్వేచ్ఛ, గౌరవం, భద్రతపై ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన చేసిన పిలుపు ప్రస్తుతం సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వస్తోంది.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURTS: AT SECUNDERABAD:
OS NO. 28 / 2023

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager
Plaintiff

And
Mr. Kantappa Nagaraju
Defendant

To
Mr. Kantappa Nagaraju
H.No. 1-10-216/A/55,
Brahmanwadi, Begumpet,
Secunerabad- 500016

Please take notice that the above named plaintiff instituted the above suit against you as Defendant for recovery of Rs 6,79,542 – 00 Ps You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 18-02-2026 at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad39
Counsel for Plaintiff


## ఘనంగా పుష్పస్ వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 27( నినాదం) :** ప్రేయర్ పవర్ చర్చ్ వెంకటాపురం బ్రాంచ్ ఏర్పాటుచేసిన క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, తోట దుష్మంత రెడ్డి , అనిల్ కిషోర్, చర్చి ఫౌండర్ జాన్ అబ్రహం, పాస్టర్ సిస్టర్ శశికళ ,సిస్టర్ స్టెల్లా, సిస్టర్ ప్రేమ,, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# పూసుకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం : మంత్రి తుమ్మల

**ఆదివాసీ గిరిజన గ్రామంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన**

**ప్రణాళిక సిద్ధం చెయ్యండి.. నిధులు తెస్తాంల్న**

**అధికారులకు మంత్రి ఆదేశాలు**

**పూసుకుంట గ్రామాన్ని రోల్ మోడల్ గా చేస్తాం : ఎమ్మెల్యే జారె**





**దమ్మపేట, డిసెంబర్ 27(నినాదం):** ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతం కొండాౌండ్లు నివసించే పూసుకుంట గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో ప్రభు త్వం అందించిన ఆయిల్ ఫామ్ సాగును ఆయన పరిశీలించారు. ఆయిల్ ఫామ్ సాగుకు తగిన నీటి వసతి కల్పించేందుకు ఐటీడీఏ సహకారంతో సోలార్ విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను రైతు యాట్ల లోకానాద్ రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రారంభించారు. ఐటీడీఏ పరిధిలో మంజూరైనా ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు, ఆదివాసీ గిరిజన రైతులకు పవర్ స్ప్రేయర్స్, సోలార్ లైట్లు, పిండి మిల్లులు ఎమ్మెల్యే జారె తో కలిసి పంపిణీ చేశారు. పలు సమస్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి : మంత్రి**

పూసుగూడెం ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అయితే అధికారులను ఆదేశించారు. పూసుకుంట గ్రామాన్ని విద్య వైద్య, వ్యవసాయం వంటి మౌలిక వసతులను అందించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడమే తమ ప్రభుత్వం లక్ష్యమని, ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే వారికి విద్యుత్ కనెక్షన్లు, సోలార్ పంపు సెట్లు అందించాలని చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ద్వారా చేయూత ఇవ్వాలని ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కావలసిన నిధులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్ని కోట్ల ఖర్చు అయినా ఎమ్మెల్యే జారె తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదేనని భరోసానిచ్చారు. నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో వాటి అన్నింటిని పూసుకుంట గ్రామానికి అందేలా చూసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మంత్రి తెలిపారు. ఈ దిశలో రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు ఆదేశించారు.

**పూసుకుంట ను రోల్ మోడల్ గా చేస్తాం.. ఎమ్మెల్యే జారె**

తమ ఆదివాసీ గిరిజన గ్రామం అయినా పూసుకుంట గ్రామాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దే బాధ్యత తమదని, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని, ఈ దిశలో పూసుకుంట గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచి జిల్లాలోని రోల్ మోడల్ విలేజ్ గా నిలుపుతామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి 100% అందరికీ అందేలా చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఏటువంటి సమస్యలున్న తనను నేరుగా కలవచ్చని ఆయన అన్నారు. పూసుకుంట గ్రామ సమగ్ర అభివృద్ధికి భాగంగా గ్రామంలో వంద శాతం సిసి రోడ్లు, ఇంకుడు గుంతలు, నిర్మిస్తున్నట్లు అయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. పూసుకుంట గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శం గ్రామంగా తీర్చిదిద్దటమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**నూతన సర్పంచ్ ను అభినందించిన మంత్రి తుమ్మల...**

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పూసుకుంట గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను వారి ద్వారా తెలుసుకున్నారు. పూసుకుంట గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత మీదేనని కావలసిన నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.10.2022 | డిమాండ్ నోటీసు తేదీ: 20.11.2025 |
|---|---|---|
| (1) గుడిగండ్ల సాయి కుమార్ రెడ్డి, తండ్రి గుడిగండ్ల నర్సింహా రెడ్డి, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: 17-1-328/ఎన్/20, ఫ్లాట్ నెం.403, సి ఎస్ ఆర్ ప్లాజా, నాగార్జున కాలనీ, చంపాపేట్, కర్మన్‌ఘాట్, వైశాలినగర్, హైదరాబాద్-500079, బి/ఓఫ "మెస్సర్స్ నితిన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్" యొక్క యజమాని, నెం. పైన తెలిపిన నివాస చిరునామా వలె, 8328203515. (2) గుడిగండ్ల నర్సింహా రెడ్డి, తండ్రి గుడిగండ్ల నీల్ రెడ్డి @అలియాస్ గుడిగండ్ల నీలు రెడ్డి, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఫ్లాట్ నెం. 403, సి ఎస్ ఆర్ ప్లాజా, నాగార్జున కాలనీ, చంపాపేట, హైదరాబాద్-500079, చిరునామా-2: 1-162/2, అజాద్ నగర్, మక్తాల్, మహబూబ్‌నగర్-509208, 8978982898. (3) మహేందర్ రెడ్డి కోటకాప్, తండ్రి నారాయణ రెడ్డి కె @అలియాస్ నారాయణ రెడ్డి కోటకర్, వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం. 3, 9వ క్రాస్, రాక్‌టౌన్ కాలనీ, నాయకి నగర్, కర్మన్‌ఘాట్, హయత్‌నగర్, రంగారెడ్డి-500068, 8919499927 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 29,96,374/- | రుణము మొత్తం రూ. 12,00,000/- |

HBSGDTF2205130002 - స్థిరాస్తి యొక్క వివరణ: తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, తొర్రూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 355, 356, 358 లలో 171 చ॥గ॥లు లేదా 142.97 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ ఆవరణ నెం. 970 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: ప్లాట్ నెం. 969, పడమర వైపు: పొరుగువారి భూమి, ఉత్తరం వైపు: ప్లాట్ నెం. 968, దక్షిణం వైపు: 30 వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 27.12.2025
ప్రదేశం: హైదరాబాద్ & మహబూబ్‌నగర్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.



| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 31.08.2019 | డిమాండ్ నోటీసు తేదీ: 20.11.2025 |
|---|---|---|
| (1) ఎండి గౌస్ పాషా, తండ్రి మిస్కిన్ మొహమ్మద్, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 5-199, మహంకాళి నగర్, మంచాల్ రోడ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, పిన్ కోడ్: 501506, బి/ఓ. "రెయిన్‌బో ఫార్మసీ" యొక్క యజమాని, నెం. 7-463, కొత్త బస్టాండ్ ఎదురుగా, వెంకటస్వామి కాంప్లెక్స్, సాగర్ రోడ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, 9912849849. (2) శైలజ పున్నం @అలియాస్ పున్న శైలజ, భర్త గౌస్ పాషా మొహమ్మద్, తండ్రి పున్న సుధాకర్, వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి: నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 5-199, మహంకాళి నగర్, మాచల్ రోడ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, పిన్‌కోడ్: 501506, చిరునామా-2: 1-68, చౌటుప్పల్ మండలం, స్వాములవారి లింగోటం, నల్గొండ-508252, బి/ఓఫ "బ్యూటీ పార్లర్ బిజినెస్", 989001097. (3) ముచ్చర్ల భాస్కర్ యాదవ్, తండ్రి రాములు ముచ్చర్ల, వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-10, చెన్నారెడ్డిగూడ, మంచాల్, ఆరుట్ల, కె వి రంగారెడ్డి, పిన్ కోడ్: 501508, బి/ఓ. "సివిల్ కాంట్రాక్ట్ వర్క్" యొక్క యజమాని, ఫోన్ నంబర్. 9912031599. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 49,99,774/- | రుణము మొత్తం రూ. 12,00,000/- |

LBNGRTF1808300011 - స్థిరాస్తి యొక్క వివరణ: ఇబ్రహీంపట్నం నగరపంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ఇబ్రహీంపట్నం గ్రా॥ వద్ద సర్వే నెం. 1429/ఔసి లో 200 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 167.23 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: ఎం.ఎ. పర్వేజ్ ఆస్తి, పడమర వైపు: ఎం.ఎ. పర్వేజ్ ఆస్తి, వాస్తవానికి: 20' వెడల్పు కంకర రోడ్డు, ఉత్తరం వైపు: పొరుగువారి ఆస్తి, దక్షిణం వైపు: రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 27.12.2025
ప్రదేశం: రంగారెడ్డి & నల్గొండ
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# 9.65శాతం పెరిగిన క్రైమ్ రేట్..

**గతానికంటే అట్రాసిటి, పోక్సో కేసులు అధికం**

**జిల్లాలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు**

**సుమారు 30 కోట్ల గంజాయి స్వాధీనం**

**శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయం**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**జిల్లా పోలీసుల వార్షిక నివేదిక-2025 ను విడుదల..**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్27 (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో,శాంతిభద్రతల పరిరక్షణలో ముందం జలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కానారెన్స్ హాలు నందు వార్షిక నివేదిక-2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ముందుగా వార్షిక నివేదిక బుక్ లెట్ ను విడుదల చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని, గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా,ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని, దారి దోపిడీ 01, దోపిడిలు 05 కేసులు,దొంగతనాలు 307 కేసులు నమోదు కాబడ్డాయి. హత్యలు 23, మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా,గత సంవత్సరం ఎస్సీ, ఎస్టీ కేసులు 102 నమోదు కాగా, ఈ ఏడాది 122 నమోద య్యాయని, పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా,ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.

**మహిళలపై నేరాలు తగ్గు ముఖం**

గత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.

**సుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేత**

జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా,ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని తెలిపారు. చోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691 రూపాయల సొత్తును కోల్పోగా, 141 కేసులలోని 1,21,99,297 రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు. లోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిద రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు. సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు, ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష,05 గురికి 10 సంవత్సరాలు, ముగ్గురికి 07 సంవత్సరాల శిక్షలు ఖరారు కాబడ్డాయి. రాబోయే నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాము. రోడ్డు ప్రమాదాల నివారించడం, స్థానికంగా గంజాయి సరఫరా, అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడితే కఠిన చర్యలు తప్పవు : సీఐ



**మహేశ్వరం, డిసెంబర్ 27( నినాదం) :** గాలిపటాల సీజన్ కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజా వాడకూడదని మీర్ పేట్ సీఐ శంకర్ నాయక్ స్పష్టం చేశారు. ఇటీవల చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు చైనా మాంజాను ఉపయోగించవద్దని సూచించారు. ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాలిపటాలని సాధారణ మాంజానే ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పట్టణాలు గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో**

**జిల్లాలో పలు అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**భారత స్వాతంత్ర్య నాయకుడు నూకల**

**రామచంద్రా రెడ్డి స్మారక విగ్రహావిష్కరణ**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర**

**సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 27(నినాదం) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో సుమారు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ,బిటి రోడ్లు,వర్షపు నీటికాలువ,వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి,ఇతర నేతలు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఇంచార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,భారత స్వాతంత్ర్య నాయకుడు,తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి నూకల రామచంద్రా రెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించి, పూలమాలలు వేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన మాజీ మంత్రివర్యులు దివంగత నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణాలు,గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు.మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలిగినందుకు గాను మనస్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి,ఈ ప్రాంత ప్రజలకు అభినందనలు తెలిపారు.నూకల రామచంద్రా రెడ్డి గురించి,వారి విద్యార్థి దశ నుంచి ఏ రకంగా పోరాటాలు చేశారు.అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కి ఉన్నతమైన స్థానాన్ని ఎక్కారు అనేది గత స్మృతుల్ని జరిగిన సంఘటనలను స్మరించుకుంటూ వారి వ్యక్తిత్వాన్ని,వారు పడ్డ కష్టాన్ని,ప్రజల పట్ల చూపించిన ప్రేమ, అభిమానం, ఆత్మీయత విశ్వసనీయతను ఎలా చూపించారు. రాజకీయాలంటే ఇలా కూడా చేయొచ్చనేది ఈరోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తు చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. భూస్వామిగా వారి నడవడికలో ఎక్కడా చూపించకుండా రాజకీయాల్లో నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా, ప్రతి ముఖ్యమంత్రి కేబినెట్లో మంత్రిగా ప్రధానమైన పాత్రను పోషించిన వారి ఆస్తుల్ని కాపాడుకోవడం కోసం కాకుండా వారి ఆస్తుల్ని సంరక్షించుకోవడం కోసం కాకుండా చట్టం అనేది భవిష్యత్తు కాలానికి ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తేవడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంత ప్రజలకి ముఖ్యంగా లంబాడి సోదరులకి ఉపయోగపడే అనేక చట్టాలతో పాటు చివరికి లంబాడీ కులాన్ని కూడా ఎస్టీ జాబితాలో కావాలని ఆనాటి కేబినెట్లో కొట్లాడి ఒప్పించి దాన్ని ఎస్టీలకు తీసుకువచ్చిన మహానుభావుడు నూకల రామచంద్రా రెడ్డి అని అన్నారు. ఇలా ప్రతి అంశంలో ప్రతి కార్యక్రమంలో తనదైన మార్పుని చూపిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ప్రముఖులతో వారికి ఉన్న సాన్నిహిత్యం చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రితో, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రామచంద్రా రెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తా అని అన్నారు.వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని,ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్,దివంగత నూకల రామచంద్రా రెడ్డి మనవరాలు రాధిక రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎంపీ సీతారాం నాయక్,ఎంఎల్సీ తకేళ్ళపల్లి రవీందర్ రావు,ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, డీసీసీ అధ్యక్షుడు భారత్ చందర్ రెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు మాట్లాడుతూ దివంగత నూకల రామచంద్రా రెడ్డి సేవలను ఎంతగానో కొనియాడారు.తదనంతరం డోర్నకల్ మండల కేంద్రంలో ట్యాంక్ బండ్ రెండు కోట్లు,బీటీ రోడ్డు డ్రైనేజ్ పనులకు ఎనిమిది కోట్ల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.అదే విధంగా మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్,గంధసిరి అంబరీష,కాంగ్రెస్ సర్పంచులు,ముఖ్య నాయకులు,రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్,మరిపెడ,డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు,అన్ని విభాగాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తార్నాకా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు భూమి కేటాయించాలి

**డిప్యూటీ మేయర్ వినతి**



**హైదరాబాద్,** డిసెంబర్27(నినాదం) : టార్నాకా లోని విజయ డెయిరీ కార్పొరేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్యపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరీ చందన దాసరి ఐఏఎస్‌ను ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయ డెయిరీ కార్పొరేషన్ పాఠశాలకు ఖాళీ చేయాలంటూ నోటీసు జారీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని డిప్యూటీ మేయర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పాఠశాల చింతల్ బస్తీ, ఎర్రకుంట, బాబా నగర్, హనుమాన్ నగర్, గోకుల్ నగర్ బస్తీ, ఆర్య వాటిక వంటి పరిసర ప్రాంతాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల పిల్లలకు ఏకైక విద్యా కేంద్రంగా ఉందని తెలిపారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, చిన్న గదులు, మౌలిక వసతుల లేమి, పరిశుభ్రత లోపంతో పాటు పాము ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల కారణంగా విద్యార్థుల సంఖ్య 450 నుంచి 100కు తగ్గిందని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాల ఖాళీ చేయడం విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రస్తుత భవనానికి గడువు పొడిగించడంతో పాటు, టార్నాకాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి శాశ్వత భూమి కేటాయించాలని కలెక్టర్‌ను డిప్యూటీ మేయర్ కోరారు. ఈ విషయంలో సానుకూల నిర?యం తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# సూరారం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్స్ పంపిణి



**చిన్నారులకు కిట్స్ పంపిణీ చేసిన సోమశేఖర్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ స్మైల్ ఫౌండేషన్ సహకారంతో మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ ఎస్) సూరారం కాలనీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ స్కూల్ బ్యాగ్స్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్, షటిల్ కిట్లను కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తనయుడు గుడిమెట్ల సోమ శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కిట్లను స్మైల్ ఫౌండేషన్ మేనేజర్ కిషోర్, సరిత, సుజాత,నాస్మిన్ ల సహకారం తో విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, నరేందర్ రెడ్డి , విజయ్ కుమార్, ప్రభాకర్ నాయుడు, సుధాకర్ ముదిరాజ్, స్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మల్లికార్జున్, విజయలక్ష్మి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్గా ఎన్.వెంకటేశ్వర్ నాయక్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా ఎన్ వెంకటేశ్వర్ నాయకులు ప్రభుత్వం నియమించడంతో శనివారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ దుండిగల్ సర్కిల్ అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్కిల్ అధికారులు డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.




## ఎస్సైకి ఘనంగా వీడ్కోలు

**ఆర్మూర్, డిసెంబర్ 27 (నినాదం):** భీంగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పని చేసి నిజామాబాద్ నాలుగవ టౌన్‌కి బదిలీ పై వెళ్ళిన ఎస్సై కే.సందీప్ ను సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పూలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ భీంగల్ ఎస్సైగా పనిచేసిన సందీప్ అనతి కాలంలోనే మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా విజయవంతం చేశారని గుర్తు చేశారు. అలాగే మండల పరిధిలో అన్ని గ్రామాలలో సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు, రోడ్ ప్రమాదాల పై అవగాహన కల్పించారని అన్నారు. పట్టణంలో పలు సమస్యల తలెత్తిన సందర్భంలో తమకు ఎల్లప్పుడూ ఎస్సై సహకరించారని, బదిలీ పై వెళ్తున్న ఎస్సై సంపూర్ణ ఆరోగ్యంతో, కుటుంబంతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బార్ల మోహన్, క్యాషియర్ హరీష్, రైటర్ నవీన్ .మహేందర్, పసుల నితీష్, చెప్పాల రాకేష్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**ఆర్మూర్, డిసెంబర్ 27 (నినాదం):** మేకలు, గొర్రెలు కల్గిన రైతులు వాటికీ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించి మేకలు, గొర్రెల్లో నట్టలను నివారించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ డీవీఏ హెచ్ ఓ డాక్టర్ గంగాధరయ్య మండల పశువైద్యధికారిని జి రాజయలక్ష్మి బట్టా పూర్, తోర్తి గ్రామాల సర్పంచ్‌లు బి ప్రవీణ్ యాదవ్, కౌడ భూమేశ్వర్ ఉపసర్పంచ్‌లు మూడ్ దయానంద్, సుమన్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. జీవులకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేస్తే అవి ఆరోగ్యంగా ఉంటాయని, మేకలు, గొర్రెలు కలిగిన రైతులకు మంచి లాభం కలుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు రైతుల ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాలోత్ భీమానాయక్, హుస్సేన్, పోకల్కర్ గణేష్, గ్రామస్తులు గణేష్ యాదవ్, గోరె మియా, గోజలా శ్రీకాంత్, ఆశన్న, మహేందర్ యాదవ్, మౌలానా, బాబూలాల్, సిబ్బంది ఎల్ ఎస్ ఏ నరేందర్, మధుకర్, తదితరులు, పాల్గొన్నారు.



### మాదాపురం గ్రామపంచాయతీలో
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పాలేరు డిసెంబర్ 27 (నినాదం):** ముదిగొండ మండలం మాదాపురం గ్రామపంచాయతీలో నూతనంగా కాంగ్రెస్ సర్పంచ్ గా ఎన్నికైన ఉప్పునూరి నాగమణి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలు పడిశాల ఉషారాణికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 45000 అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి ఉప్పునూరి నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన అన్ని పథకాలు అదేవిధంగా చేస్తారని ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదవారికి అందే విధంగా చూస్తామని చెప్పినారు ఈ కార్యక్రమం వార్డ్ నెంబర్లు ఉప సర్పంచ్ నాగిరెడ్డి 10 వార్డ్ నెంబర్ కరుణాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.



## ఘనంగా వీర బాల్ దివస్

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** నగరంలోని గాజుల్ పేట్ గురుద్వార్‌లో నిర్వహించిన వీర బాల్ దివస్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. సిక్కు చరిత్రలో వీర బాల్ దివస్‌కు ఉన్న గొప్ప ప్రాముఖ్యతను వివరించారు. వారి త్యాగాలు దేశభక్తి, ధైర్యసాహసాలకు చిరస్మరణీయ ప్రతీకలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగొల్ల. లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, బీజేపీ మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్, మఠం. పవన్, ముండాడ. పవన్, మరావర్. కృష్ణ గురుద్వార్ నిర్వాహకులు, సిక్కు సంఘ నాయకులు, , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగికి నివాళులర్పించిన ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు

**ఖమ్మం, డిసెంబర్ 28(నినాదం):** రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగి అయిన కట్టేకోల యాదగిరి మరణం తీరని లోటు అని ఎలక్ట్రిసిటీ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకుడు గాదేమోహన్ రెడ్డి అన్నారు. శనివారం ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స పొందుతూ యాదగిరి మరణించారు. వార్త తెలుసుకున్న మోహన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు వారి నివాసానికి వెళ్లి వారి బతికాయంపై పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిరు.

# జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

- రెండు కార్డుల విధానం దేనికి
- జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా
- మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని
- పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా
- 252 జీవోను సవరించాలి..
- అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి
- ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి
- టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం
- జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..






**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 27 (నినాదం):** జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష...ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే-టీజేఎఫ్ హెచ్-143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటాయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయులను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు.

**అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం.**

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, , టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా కమిటీ, కార్యవర్గసభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర అజరామరం

**కార్యక్రమ సమన్వయకర్త, పూర్వ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్**



**ఆర్మూర్, డిసెంబర్ 27 (నినాదం):** ఇందూరు జిల్లా ఆర్మూర్ మండలం ఆదర్శ అంకాపూర్ గ్రామంలోని అర్గుల్ వెళ్లే మార్గంలోగల వైదిక ధ్యాన యోగ ఆశ్రమంలో శ్రీమద్భగవద్గీత దీక్ష (పారాయణము), ఉదయం గాయత్రి హోమము, సాయంత్రం మృత్యుంజయ మహా యజ్ఞాల్ని ఉదయం7:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సాయంత్రం 4 గంటల నుండి7:30 వరకు డిసెంబర్ 9 మంగళవారం నుండి డిసెంబర్ 26 శుక్రవారం వరకు నిర్వహించిన సత్ కార్యక్రమాలను 18 రోజుల పాటు ఆర్మూర్, నిజామాబాద్ కు చెందిన జర్నలిస్టు మిత్రులు తమ తమ పత్రికలో ప్రచురించి తమ కర్తవ్యం ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మీడియా ప్రతినిధి, పూర్వ జర్నలిస్ట్, ఆధ్యాత్మిక ధర్మ ప్రచార కార్యకర్త కంకణాల రాజేశ్వర్ శనివారం జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ ఇట్టి మహత్ కార్యక్రమాలను తమ పత్రికలో ప్రచురించి పరోక్ష మహా యజ్ఞంలో పాల్గొన్నవారయ్యారని అన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అజరామరమైనది. సర్వదా కృతజ్ఞతలు ధన్యవాదాలు అని అన్నారు.




## నగరంలో రెండు ఏటీఎంలలో చోరీ

**గ్యాస్ కట్టర్‌లతో కోసీ 42 లక్షల అపహరణ**

**తెల్లవారుజామున ఘటన**

**ఘటన స్థలాన్ని ఇన్ చార్జి పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** నిజామాబాద్ నగరంలో శనివారం తెల్లవారుజామున రెండు ఏటీఎంల్లో దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు. రూ.42 లక్షల నగదు చోరీ చేశారు. నగరంలోని వర్నిరోడు లోని ఎస్ బి ఐ బ్యాంకు ఏటీఎంలో చోరీకి పాల్పడ్డారు. వర్ని రోడ్డు ఎస్ బి ఐ ఏటీఎం లో తెల్లవారుజామున 3.10 నిమిషాలకు ఎంటియంలో ప్రవేశించి గ్యాస్ కట్టర్ తో కోసి రూ.15 లక్షల నగదు చోరీకి పాల్పడ్డారు. కారులో వచ్చిన ఐదుగురు అగంతక ముఠా ఈ దొంగతనాలకు పాల్పడ్డారు. శనివారం తెల్లవారుజామున 3.22 నిమిషాలకు గ్యాస్ కట్టర్ లతో నగరంలోని హైదరాబాద్ రోడ్డులోని బ్యాంకు కాలనీ( పాంగ్రా) లోని డి సి బి బ్యాంక్ ను కొల్లగొట్టారు. అందులో 27 లక్షల నగదు వరకు ఉండగా గ్యాస్ కట్టర్ లతో కోసి చోరీకి పాల్పడ్డారు. సంబంధిత ప్రాంతంలో ఉన్న సిసి టివి పుటేజీ ను పరిశీలిస్తున్నారు. అంతర్ రాష్ట్ర ఎటిఎంలలో చోరీకి పాల్పడిన ముఠా పని అని అనుమానిస్తున్నారు. చోరి అనంతరం సంబంధిత ముఠా కార్ లో మాధవ నగర్ వైపు వెళ్లినట్టు తెలిసింది. ఘటన స్థలాన్ని ఇన్ చార్జి పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర శనివారం నిజామాబాద్ డిసీపీ బస్వారెడ్డి, ఎసీపీ రాజా వెంకట్ రెడ్డి, నాల్గవ టౌన్ ఎస్ హెచ్ఓ సతీష్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ స్థానిక ఎస్ఐల పరిశీలించారు. ఎటిఎంలలో చోరిలకు పాల్పడిన ముఠా కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రత్యేక టీంలను రంగంలోకి దించారు. రహదారులపై ఉన్న పోలీస్ స్టేషన్ లకు సంబంధిత కార్ అచూకి కోసం తనిఖీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. పకడ్బందిగా రెక్కి అనంతరం ముఠా చోరీలకు పాల్పడిందని అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ సేకరణ, ఏటీఎం లోపలి, బయట పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి విశ్లేషణ చేయాలని ఆదేశించారు. పలు ఏటీఎం లో చోరీలకు పాల్పడ్డ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.

### ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఏటీఎంలో చోరీ నిందితులను పట్టుకునేందుకు క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిపి ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు, బ్యాంకులు, జన సాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు.

## చిత్తలూరి కన్నయ్య దశదిన కర్మ కార్యక్రమం

**పాల్గొన్న వున్నం బ్రహయ్య, గ్రామ సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి..!**



**పాలేరు డిసెంబర్ 27 (నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కీ.శే చిత్తలూరి కన్నయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించినారు నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్,పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి వారి నివాసానికి వెళ్లి,వారి చిత్ర పటానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు వారి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు,ఎస్.కె హుస్సేన్, చెరువు మదరం సర్పంచ్ అమరగాని ఎల్లయ్య, తిరుమలాపురం సర్పంచ్ కామదాన ప్రవీణ్,కందాళ యూత్ అధ్యక్షుడు దాసరి ఉదయ్,సోషల్ మీడియా అధ్యక్షుడు,మాదాసు ఆదాం,కాసాని వెంకటేష్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మానసిక వికలాంగురాలుపై అత్యాచారం చేసిన వ్యక్తులను
## వెంటనే అరెస్ట్ చేయాలి

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు ముల్లె నారాయణమ్మ**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 27 (నినాదం):** మానసిక వికలాంగురాలు పై అత్యాచారం చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముల్లె నారాయణమ్మ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండల పరిధిలోని ఓ గ్రామంలో మానసిక వికలాంగులపై సమీప బంధువులైన ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేయడం హేయమైన చర్యని ఆమె అన్నారు ఇంటి పక్కన ఉంటున్న సొంత బంధువులే ఇలాంటి చర్యలకు పాల్పడడం వల్ల నమ్మలేని పరిస్థితి ఏర్పడ్డాయని అన్నారు మహిళలు బయటికెళ్ళి సొంతంగా ఏదైనా పని చేసుకుని బతకాలన్న బతకలేని పరిస్థితులు ఉన్నాయని మరియు మానసిక వికలాంగురాలు అని కూడా చూడకుండా ఇలాంటి దారుణాలకు పాల్పడడం క్షమించలేని చర్య అని అమ అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల కోసం ఎన్ని చట్టాలు తెచ్చిన అవి సక్రమంగా అమలు చేయకపోవడంతో ఇలాంటి దారుణాలు పెరిగిపోతున్నాయని ఆమె తెలిపారు ప్రభుత్వాలు ఇకనైనా మేలుకొని వికలాంగుల 2016 చట్ట ప్రకారం చర్యలు తీసుకుని దుండగులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు.




### బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన రోజే
## కాంగ్రెస్ నాయకులు చర్లపల్లి జైలుకు

**సర్పంచుల అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు డిసెంబర్ 27(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రాబో ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం వచ్చిన రోజే, కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ చర్ల పెల్లి జైలుకు తరలిస్తామని పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సంచనల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచుల అభినందన సభ శనివారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన సర్పంచులు, ఉపసర్పంచుల ను వార్డ్ మెంబర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న దుర్మార్గపు దాడులు, అక్రమ దోపిడీ పై బిఆర్ఎస్ ప్రభుత్వము పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ప్రమాణస్వీకారం చేసిన రోజే దోషులను అందర్నీ చర్లపల్లి జైలుకి తరలిస్తామని ఆయన హెచ్చరించారు. మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైకి దాడి చేసిన కేసుల్లో కాంగ్రెస్ నాయకులందరూ ఇరుక్కున్నారని వారందరిపై నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టారని, పదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలపై అట్రాసిటీ కేసులు పెట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం పై దాడి చేసిన 109 మంది పై నాన్ బైబుల్ కేసులో అందరినీ చర్లపల్లి జైలుకు తరలిస్తామని, అప్పుడు ఎవరిని వది లేది లేదని హెచ్చరించారు. పినపాక నియోజకవర్గం లో జరిగిన అవినీతి ఇసుక ర్యాంపుల దోపిడీ ల్యాండ్ మాఫియా, భూ ఆక్రమణలపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వదిలేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లతో పాటు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



### బిసిటియు క్యాలెండర్.. సావిత్రి బాయి పూలే పురస్కారాల
## కరపత్రాల ఆవిష్కరణ

**ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** బీసీటీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, జనవరి 10న నిర్వహించే సావిత్రిబాయి పూలే పురస్కారాల కరపత్రాలను బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి తన నివాసం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని, 10 వ తరగతి ఫలితాలలో మరింత ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని రాష్ట్రంలో జిల్లా ను మొదట స్థానం లో నిలపడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బట్టు కళ్యాణి, బిసిటియు నాయకులు శ్రీరామ సతీష్, గంగోనే సంజీవ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

**జంతు బలులతో ఉన్మాదం**

**బర్త్‌డే రోజు ఇదేనా చేసేది**

**ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు**

**రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు**

**హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక**





**అమరావతి, డిసెంబర్27(నినాదం):** రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

## సిఐటియు సభల కోసం విశాకకు ప్రకాశ్‌రాజ్ రాక



**విశాఖపట్టణం, డిసెంబర్27(నినాదం):** సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా శనివారం నుంచి విశాఖపట్నంలో నిర్వహించే 'శ్రామిక ఉత్సవ్'లో పాల్గొనేందుకు ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ శనివారం ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సిఐటియు నేతలు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎం. జగ్గునాయుడు, శ్రామిక ఉత్సవ్ ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఐద్వా జనరల్ సెక్రెటరీ కె.రమాదేవి తదితరులు ఉన్నారు. ఈ మహాసభల సందర్భంగా జరిగే సాంస్కృతిక , సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. దేశవ్యాప్త కార్మిక ప్రతినిధులు హాజరవుతున్న ఈ ఉత్సవాల్లో ఆయన రాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## 40కి చేరిన కిలో టమాటా



**అనంతపురం, డిసెంబర్27 (నినాదం):** జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా పలుకుతున్నాయి. వారం రోజులుగా కక్కలపల్లి టమోటా మార్కెట్లో కిలో గరిష్ఠ ధర రూ.40కిపైగానే పలుకుతున్నాయి. శుక్రవారం గరిష్ఠ ధర రూ.46 పలికింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రస్తుతం టమోటాకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. కక్కలపల్లి మార్కెట్‌కు రెండు, మూడు వేల బాక్సులకు మించి దిగుబడులు రావట్లేదు. గతంలో ఒక్కో మండీకి పదివేలకుపైగానే టమోటా బాక్సులు వచ్చేవి. శుక్రవారం మార్కెట్‌కు 1,350 టన్నుల కాయలు మాత్రమే వచ్చాయి. కిలో గరిష్ఠంగా రూ.46తో అమ్ముడుపోయాయి. కనిష్ఠంగా రూ.20 పలుకగా.. సరాసరి రూ.34తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి తెలిపారు.

## గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు



**గుంటూరు, డిసెంబర్27 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్-16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్‌లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితీ సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

## మా అమ్మాయి పేరుతో విద్యా సంస్థను నెలకొల్పండి

**ఆయేరా మీరా తల్లిదండ్రులు**



**విజయవాడ, డిసెంబర్27(నినాదం):** విజయవాడలో ఆయేరా మీరా హత్య జరిగిన విషయం తెలిసిందే. అయితే ఆమె తల్లిదండ్రులు కీలక విజ్ఞప్తిని తెరపైకి తీసుకొచ్చారు. ఆయేషా మీరా పేరుతో విద్యా సంస్థను నెలకొప్పాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏపీ మహిళా కమిషన్‌కు తెలిపారు. శనివారం ఆయేషా మీరా సంస్మరణ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజను కలిశారు. తమ కూతురి పేరుతో విద్యా సంస్థను నెలకొల్పి, డిసెంబర్ 27న సంస్మరణ దినోత్సవంగా నిర్వహించాలని ఆయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, బాషా కోరారు. కాగా విజయవాడ ఇబ్రహీంపట్నంలో 18 ఏళ్ల క్రితం ఇదే రోజున ఆయేషా మీరా హత్యకు గురయ్యారు. ఫార్మాసి చదువుతున్న ఆయేషాపై హాస్టల్‌లో అత్యాచారం చేసి దారుణంగా చంపేశారు. అయితే ఈ కేసులో ఇప్పటివరకూ నిందితులెవరో కనిపెట్టలేకపోయారు. సత్యంబాబును దోషిగా చూపారు. కాని నిర్దోషిగా కోర్టు తీర్పు ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ విచారించింది. నివేదికను కోర్టుకు సమర్పించింది. తీర్పు రావాల్సి ఉంది. ఈ సమయంలో ఆయేషా మీరా తల్లిదండ్రులు తమ కూతురిపేరుతో విద్యా సంస్థను నెలకొల్పాలని కోరడం చర్చనీయాంశంగా మారింది.

## 'ఓ' పాజిటివ్‌కు బదులు 'ఏ' పాజిటివ్ బ్లడ్

**బాలింత మృతి**



**నరసరావుపేట టౌన్, డిసెంబర్27(నినాదం):** పల్నాడు జిల్లా, నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో ఇటీవల సంచలనంగా మారిన బాలింత మృతిపై జరిగిన విచారణలో దారుణ వాస్తవాలు వెల్లడయినట్లు తెలుస్తోంది. రక్త మార్పిడి విషయంలో ప్రభుత్వ డాక్టర్, బ్లడ్ బ్యాంక్ అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని విచారణలో తేలినట్లు అత్యున్నత స్థాయి వర్గాలు పేర్కొన్నాయి. రెంటచింతల మండలం పాల్వాయిగేటు గ్రామానికి చెందిన సాగరమ్మ (21) పురిటినొప్పులతో ఈ నెల 15వ తేదీన నరసరావుపేటలోని ఏరియా వైద్యశాలకు వచ్చింది. 17న కాన్పు చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఆమెకు 'ఓ' పాజిటివ్ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాలలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ నుంచి రక్తాన్ని తీసుకువచ్చారు. అయితే రక్తం ఎక్కించే సమయంలో ఆమె శరీరంపై దద్దుర్లు రావడం ప్రారంభమైంది. ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయింది.

**తీవ్ర నిర్లక్ష్యం**

'ఓ' పాజిటివ్ బదులుగా 'ఏ' పాజిటివ్ రక్తం ఎక్కించడం వల్లే ఈ ఘటన జరిగిందని ఇందుకు సంబంధించి విచారణలో వెల్లడయినట్లు తెలిసింది. దీంతో రక్త గ్రూప్ నిర్ధారణ, క్రాస్ మ్యాచ్, డబుల్ చెక్.. వంటి ముఖ్య విధానాలను అటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది.. ఇటు వైద్యులు విస్మరించారన్న విషయం స్పష్టమైంది. విచారణ నేపథ్యంలో తప్పు మాది కాదంటే మాది కాదంటూ ఇటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, అటు వైద్యులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పైగా వీరిపై చర్యలు తీసుకోవద్దంటూ ఉన్నతాధికారులపై అధికార పార్టీ నేత ఒకరు తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. బ్లడ్ బ్యాంక్‌పై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణసైతం పూర్తిగా కొరవడినట్లు విమర్శలు వస్తున్నాయి. మరోవైపు మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి వివాదాన్ని సర్దుమణిగింపచేస్తున్నట్లు కూడా తెలుస్తోంది.

**త్వరలో చర్యలు..**

**- ఎం ప్రసూన, డీసీహెచ్ఎస్, పల్నాడు జిల్లా**

బాలింత మృతిపై విచారణ జరిపి నివేదికను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, వైద్యశాఖ ఉన్నతాధికారులకు పంపించాం. బాధ్యులపై త్వరలో చర్యలుంటాయి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

## దేవుడా.. నా తోడును తీసుకెళ్లిపోయావా...



**కొత్తవలస, డిసెంబర్27(నినాదం):** మండలంలోని నిమ్మలపాలెం గ్రామానికి చెందిన సంపర్తి పెదరాము(67), అప్పలకొండ వృద్ధ దంపతులు ప్రతిరోజు కొత్తవలస మండల కేంద్రంలోని పలు షాపుల ముందు చెత్తను ఊడ్చుతూ, నీళ్లు చల్లి ముగ్గులు పెట్టే పనులు చేస్తారు. షాపుల యజమానులు ఇచ్చిన కొద్దిపాటి పైకంతో జీవనాన్ని సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారు ఉన్నా ఎవరిదారి చూసుకొని వారు వెళ్లిపోయారు. ఇద్దరూ ఒకరికి ఒకరు అన్నట్టు జీవనం సాగిస్తున్నారు. ఎప్పటివలే శుక్రవారం ఉదయాన్నే కొత్తవలస చేరుకున్న దంపతులిద్దరూ షాపుల ముందు పనులు ముగించారు. తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కొత్తవలస బస్టాప్‌లో బస్సుకోసం ఎదురు చూస్తున్నారు. ఇంతలో ఎస్.కోట డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు వచ్చింది. శక్తిని కూడదీసుకుని బస్సు ఎక్కేందుకు సిద్ధమవుతున్న క్రమంలో బస్సు కాస్తా ముందుకు వెళ్లిపోవడంతో... అప్పటికే కాలువ నిర్మాణం కోసం తవ్విన మట్టిపోగులపై ఉన్న వృద్ధుడు ఒక్కసారి జారిపోయి బస్సు వెనుక చక్రాల కింద పడిపోయాడు. ఆయనపైనుంచి బస్సు వెళ్లడంతో గిలగిలా కొట్టుకుంటూ కన్నుమూశాడు. ఈ ఘటనను పక్కనే ఉన్న భార్య అప్పలకొండ చూసి గట్టిగా కేకేలు వేసింది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భర్తను చూసి కన్నీటిపర్యంతమైంది. క్షణాల్లో భర్త విగతజీవిగా మారడంతో గుండెలవిసేలా రోదించింది. మృతుడి భార్య అప్పలకొండ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సీఐ షణ్ముకరావు తెలిపారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట సీహెచ్‌సీకి తరలించారు.

**ఊరికి చేర్చే బస్సు కిందే ఊపిరిపోయింది..**

షాపుల ముందు చెత్త ఊడ్చే పనులు పూర్తిచేసి ఊరికి చేరుకునేందుకు వేచిచూసిన బస్సు కిందే ఊపిరి పోవడంతో స్థానికులు కన్నీరుపెట్టారు. రోదిస్తున్న వృద్ధురాలిని ఓదార్చారు. కొత్తవలస కూడలిలో రైల్వే అండర్ బ్రిడ్జిని ఆనకొని గోడను అధికారులు నిర్మిస్తున్నారు. ఈ గోడ నిర్మాణానికి కూడలిలోని కొంతభాగాన్ని తవ్వేసి మట్టిని గట్టులావేశారు. ఈ గట్టుపైనే నిల్చొని ప్రయాణికులు బస్సు ఎక్కాల్సిన పరిస్థితి. ప్రమాదవశాత్తు గట్టుపై నుంచే జారిపడిన రాము బస్సు చక్రాల కింద పడడంతో మృతి చెందాడు.

## పవన్.. అప్పుడు ఊగిపోయావు.. ఇప్పుడేమైంది?

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**విజయవాడ, డిసెంబర్27(నినాదం):** విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు ఉద్యమం ఒక చరిత్ర. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మోదీ కన్నుపడింది. అందుకే ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారు. ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ స్టీల్‌ప్లాంట్‌పై ఊగిపోతూ మాట్లాడారు.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారు? టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. విశాఖ ఉక్కుకి ఎంతో చరిత్ర ఉంది. 1966లో స్టీల్ ప్లాంట్ కోసం అమృతరావు నిరాహారదీక్ష చేశారు. పార్లమెంట్‌లో విశాఖ స్టీల్‌పై ఇందిరాగాంధీ ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రరాష్ట్రానికి అతిపెద్ద ఆస్తిగా మారింది. విశాఖ ఉక్కు ఉద్యమం ఒక చరిత్ర. ఆంధ్రుల ఆస్తి స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుకు కట్టబెట్టాలనే కుట్ర మొదలైంది. రాష్ట్ర విభజనతో ఏపీలో కాంగ్రెస్‌కు నాయకులు లేకుండా పోయారు.. కార్యకర్తలు మిగిలారు. ఏపీ ప్రజలు ఆలోచన చేయాలి. పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ కోసం ఊగిపోతూ మాట్లాడారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవి తీసుకుని మాట్లాడకుండా కూర్చున్నాడు. రాష్ట్ర విభజన తర్వాత రెండు సార్లు చంద్రబాబు సీఎం అయ్యాడు. ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపలేక పోతున్నారు. కుల పిచ్చిలో ఏపీ ప్రజలు నాయకులను ఎన్నుకుంటున్నారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవాలనే ఇంగిత జ్ఞానం కూడా బీజేపీ ప్రభుత్వానికి లేదు' అని ఘాటు విమర్శలు చేశారు.

## మందడంలో కేంద్రమంత్రి పెమ్మసానికి నిరసన సెగ

**గుంటూరు, డిసెంబర్27(నినాదం):** మందడంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి నిరసన సెగ తగిలింది. నిన్న గ్రామసభలో రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన పెమ్మసానిని.. మీరు ఎందుకొచ్చారంటూ రైతు కుటుంబం నిలదీసింది. మళ్లీ ఎవరిని చంపడానికి వచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వల్లే రామారావు చనిపోయాడని ఆరోపించిన రైతు రామారావు కుటుంబ సభ్యులు.. పోయిన మనిషిని తీసుకొస్తారా అంటూ నిలదీశారు. 'మీ సానుభూతి మాకు అక్కర్లేదు" అంటూ రైతు కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానిలో ఎన్-8 రోడ్డు నిర్మాణంలో భాగంగా తుళ్లూరు మండలం మందడం గ్రామంలో ఇళ్లు కోల్పోతున్న బాధిత రైతులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి నారాయణతో పాటు స్థానిక శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తుండగా.. గ్రామానికి చెందిన రైతు దొండపాటి రామారావు స్పందిస్తూ.. 'మమ్మల్ని ముంచేశారు. అప్పుడు భూసమీకరణలో రెండెకరాలు పొలం ఇస్తే.. మాకు ఇవ్వాల్సిన ప్లాట్లు వాగులో ఇచ్చారు. ఇప్పుడు మాకున్న ఇంటి స్థలం కూడా తీసుకుంటున్నారు. గతంలో నేను రాజధాని భూ సమీకరణ కోసం రెండెకరాల భూమి ఇస్తే అందుకు బదులుగా ప్లాట్లు వాగులో ఇచ్చారు. అక్కడకు వెళ్లి మేం ఎలా నివాసం ఉండాలి..?' అంటూ ఆక్రోశించారు. ఈ ప్రభుత్వం తమను ముంచేసిందని మండిపడ్డారు. రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారందరికీ సీడ్ యాక్సెస్ రోడ్డులో ఒకేచోట స్థలాలివ్వాలని కోరారు. ముక్కలు ముక్కలుగా ప్లాట్లు ఇస్తే.. హైదరాబాద్‌లో రైతు గొంతు కోసుకున్నట్లుగా తాము కూడా గొంతు కోసుకోవాల్సి వస్తుందని ఆవేదనగా చెప్పాడు. రైతు రామారావు తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఉండగా.. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కల్పించుకుని ఆయన్ను మాట్లాడనివ్వలేదు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామంటూ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.

ఈ క్రమంలో వేదిక నుంచి వెనుతిరిగిన రైతు దొండపాటి రామారావు రెండడుగులు వేయగానే ఒక్కసారిగా గుండెనొప్పితో కుప్పకూలారు. సభలో ఉన్న స్థానికులు, రైతులు వెంటనే ఆయన్ను వెంటనే మణిపాల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## తెచ్చిన అప్పులంతా వారి జేబుల్లోకే..

**వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి**

**పుత్తా శివశంకర్**




**తాడేపల్లి, డిసెంబర్27(నినాదం):** లెక్కా జమ లేకుండా ఏడాదిన్నరలోనే రూ.2.80 లక్షల కోట్లు అప్పులు చేసి ఏపీని సీఎం చంద్రబాబు దివాళా అంచున నిలబెట్టాడని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోయినా, రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు కూడా కనిపించకపోయినా అప్పులు మాత్రం రూ. 2.80 లక్షల కోట్లకు చేరుకున్నాయని వివరించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులకు లెక్కలుంటే చూపించాలని శివశంకర్ డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ నుంచి రూ.18 వేల కోట్లు అప్పులు తెచ్చి కూడా మామిడి రైతులకు మద్ధతు ధర కింద చెల్లించాల్సిన రూ. 260 కోట్లు కూడా ఇవ్వలేదని వివరించారు. చంద్రబాబు అప్పుల ద్వారా తెస్తున్న డబ్బంతా ఆయన బినామీల జేబుల్లోకే చేరుతోందని, అప్పులు తెచ్చిన డబ్బుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొంటూ కూడా కేవలం రూ. 3.72 లక్షల కోట్లు అప్పులు చేశారని, అందులోనూ రూ. 2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని వెల్లడించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే 2.80 లక్షల కోట్లు అప్పులు చేసినా ఏ ఒక్క దానికీ బాధ్యతగా లెక్కలు చూపించడం లేదని చెప్పారు. పోర్టులు, మెడికల్ కాలేజీలు, ఇళ్ల స్థలాల పంపిణీ, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు వంటి వాటి ద్వారా వైఎస్ జగన్ సృష్టించిన సంపదను కూటమి నాయకులు దోచుకుతింటున్నారని పుత్తా శివశంకర్ మండిపడ్డారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**ఆ ముగ్గురు ప్రత్యేక విమానాల్లో 70 సార్లు హైదరాబాద్‌కి..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరలోనే అప్పులు రూ.2.80 లక్షల కోట్లను మించిపోయాయి. మంగళవారం వారం వచ్చిందంటే అప్పుల కోసం ఆర్బీఐ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి. బడ్జెట్ పరిధిలో చేసిన అప్పులు రూ.1,58,880 కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తూ చేసిన అప్పులు రూ. 71,295 కోట్లు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్.. నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా అవసరం లేదంటూనే రాజధాని కోసం చేసిన అప్పు రూ. 47,387 కోట్లు. ఇంత భారీగా అప్పులు చేసి కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేసిన ఆనవాళ్లు కనిపించడం లేదు. డీఏలు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు సంగతి పక్కనపెడితే కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చడం లేదు. పదిహేనో తేదీ వచ్చినా కొన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు జమ కావడం లేదు. కానీ అప్పు చేసి తెచ్చిన ఈ డబ్బంతా ఏమవుతున్నట్టు అని ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు ఒక్కొక్కరు 70 సార్లకు మించి హైదరాబాద్‌కి ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ తెచ్చిన అప్పులతో జల్సాలు చేస్తున్నారు. ఇంకోపక్క చంద్రబాబు తన బినామీలకు రాష్ట్ర సంపదను విచ్చలవిడిగా దోచిపెడుతున్నారు.

**సంపద సృష్టి లేదు.. దోచుకోవడమే**


వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కరోనా సంక్షోభం ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ అప్పులు తీసుకొచ్చి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఇంకోపక్క మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలు, గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, హెల్త్ క్లీనిక్‌లు నిర్మించారు. 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి దాదాపు 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. ఈ విధంగా రాష్ట్రంలో లక్షల కోట్ల సంపద సృష్టించారు. మొత్తంగా ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రూ. 3.72 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. టీడీపీ, జనసేన, బీజేపీ, ఎల్లో మీడియా మాత్రం రూ.14 లక్షల అప్పులు చేశారంటూ దుష్ప్రచారం చేశారు. అందులో డీబీటీ ద్వారా ఏకంగా రూ. 2.73 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే వివిధ సంక్షేమ పథకాల రూపంలో జమ చేయడం జరిగింది. వైయస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 70 శాతంకిపైగా అప్పులు ఏడాదిన్నరలోనే చేశారు.

**మైనింగ్ ఆదాయం తాకట్టు పెట్టి రూ. 9 వేల కోట్లు అప్పు**

రైతులు పండించిన ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర ఇచ్చింది లేకపోయినా మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 18,700 కోట్లు అప్పులు చేశారు. మామిడి రైతులకు మద్ధతు ధర చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రూ.260 కోట్లు చెల్లించాలి. మామిడి రైతులు మద్ధతు ధర కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా పట్టించుకున్న పాపానపోవడం లేదు. మైనింగ్ ఆదాయాన్ని ప్రైవేటు యాజమన్యాలకు కట్టబెడుతూ రూ. 9 వేల కోట్లు అప్పులు చేశారు. విమానాశ్రయాల కోసం సెంట్ భూమి కొనకపోయినా ఎయిర్‌పోర్టుల అభివృద్ధి పేరుతో వెయ్యి కోట్లు అప్పులు తెచ్చారు. ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.5,400 కోట్ల అప్పులు తెచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే అప్పులు ఎఫ్ఆర్‌బీఎం పరిధికి లోబడి 6.5 శాతంకి మించి వడ్డీ ఉండకూడదని ఆర్బీఐ స్పష్టంగా చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఉల్లంఘించి 9.15 శాతం భారీ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎఫ్ఆర్‌బీఎం పరిధికి లోబడి అప్పులు తెస్తే, వ్యంగ్యంగా హెడ్డింగులు పెట్టి ఎల్లో మీడియా ప్రభుత్వాన్ని తూలనాడింది. కాని కూటమి ప్రభుత్వంలో ఏడాదిన్నరలోనే దారుణంగా అప్పులు చేస్తుంటే రుణ సమీకరణ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. తనకిష్టమైన చంద్రబాబు అధికారంలో ఉండటంతో అప్పుల వార్తలను లోపలి పేజీల్లో చిన్నవార్తగా ప్రచురించి మమ అనిపిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్ సృష్టించిన సంపదను పంచుకుతింటున్నారు. రెండేళ్లు కూడా నిండకుండానే ఏపీని దివాళా అంచున నిలబెట్టారని పుత్తా శివశంకర్ మండిపడ్డారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయం..

**• 31న తుది నోటిఫికేషన్**



**అమరావతి, డిసెంబర్27(నినాదం):** జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనుంది. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై అమరావతి సచివాలయంలో మంత్రులు, అధికారులతో శనివారం సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన అభ్యంతారాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 927 అభ్యంతరాలను పరిశీలించారు. ఈ మేరకు తుది నిర్ణయం తీసుకోవాలని సమీక్షలో నిర్ణయించారు. మార్పులు చేర్పుల తర్వాత డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులకు సీఎం సూచించినట్లు తెలుస్తోంది. కాగా జిల్లాల పునర్విభజనపై గత నెల 27న ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే అభ్యంతరాలకు నెల రోజుల సమయం ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండటంతో తాజాగా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

సంపాదకీయం

### హిందువులే లక్ష్యంగా

# బంగ్లాలో దాడులు !

బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది.

శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు. విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హదీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షి లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

# భారత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా



**డిసెంబర్ 28...**
**రతన్ నవల్ టాటా జయంతి**

భారత దేశ పారిశ్రామిక రంగంలో గొప్ప మార్పులను సృష్టించిన వ్యక్తి రతన్ నవల్ టాటా. ఆయన నిపుణత, వ్యాపార దృష్టి, సమాజం పట్ల ఉన్న బాధ్యతభావం భారతీయ వ్యాపార రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. టాటా గ్రూప్‌ను అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే కాకుండా, భారతీయుల జీవితాలను మెరుగుపరిచే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**ప్రారంభ జీవితం**

1937 డిసెంబర్ 28న ముంబైలో జన్మించిన రతన్ టాటా, టాటా కుటుంబానికి చెందినవారు. ఆయన తండ్రి నవల్ టాటా, తల్లి సోనూ టాటా. చిన్నతనంలో తల్లిదండ్రుల విడాకుల కారణంగా ఆయన నానమ్మ సారస్వతీ టాటా సంరక్షణలో పెరిగారు. చిన్నప్పటి నుంచే రతన్ టాటాలో వినూత్న ఆలోచనల పట్ల ఆసక్తి కనిపించేది. విద్యలోనూ ఆయన ప్రావీణ్యం ప్రత్యేకమైంది. ముంబైలోని క్యాంపియన్ స్కూల్‌లో తన పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీ నుండి ఆర్కిటెక్చర్‌లో డిగ్రీని సంపాదించారు. అదే సమయంలో హార్వార్డ్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్ కోర్సును కూడా పూర్తి చేశారు.

**టాటా గ్రూప్‌లో ప్రవేశం**

రతన్ టాటా తన కెరీర్‌ను 1962లో టాటా స్టీల్ డివిజన్‌లో ప్రారంభించారు. ఫ్లోర్ మేనేజర్‌గా చిన్నస్థాయి ఉద్యోగం నుంచి ప్రారంభించి, సమర్థత, వినయం, కృషి ద్వారా అత్యున్నత స్థాయికి ఎదిగారు. 1991లో, జెఆర్డీ టాటా పదవీ విరమణ అనంతరం, రతన్ టాటా, టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు. టాటా గ్రూప్‌పై రతన్ టాటా ప్రభావం రతన్ టాటా చైర్మన్‌గా ఉన్న కాలంలో, టాటా గ్రూప్ అనేక కొత్త విజయాలను సాధించింది.

**వ్యాపార విస్తరణ...**

రతన్ టాటా నాయకత్వంలో టాటా గ్రూప్ అనేక కొత్త రంగాలలోకి ప్రవేశించింది. ఆటోమొబైల్స్, టెక్నాలజీ, గ్లోబల్ హోటల్స్, రిటైల్, టెలికమ్యూనికేషన్ వంటి విభాగాలలో టాటా గ్రూప్ ప్రపంచంలో పేరు తెచ్చుకుంది.

మైలురాయిగా నిలిచిన ప్రాజెక్టులు...

**టాటా నానో:** ప్రపంచంలో అతి తక్కువ ధరతో కార్‌ను రూపొందించడం ద్వారా సామాన్యుడి కలను నిజం చేశారు.

**జాగ్వార్-ల్యాండ్ రోవర్:** బ్రిటన్‌కు చెందిన ఈ బ్రాండ్లను కొనుగోలు చేసి, టాటా మోటార్స్‌ను అంతర్జాతీయంగా గుర్తింపు ను తెచ్చిపెట్టారు.

**టాటా టీ:** బ్రిటిష్ బ్రాండ్ టెట్‌లీ టీని కొనుగోలు చేసి, టాటా గ్రూప్‌ను అంతర్జాతీయ పానీయ మార్కెట్లోకి ప్రవేశపెట్టారు.

**నూతన ఆవిష్కరణలు:**

రతన్ టాటా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి, టాటా గ్రూప్‌లో సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేశారు.

**సామాజిక బాధ్యత**

రతన్ టాటా కేవలం వ్యాపార ప్రయోజనాలకు మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేయడంలోనూ విశేషంగా ముందున్నారు. టాటా ట్రస్ట్ ద్వారా ఆరోగ్యం, విద్య, గ్రామీణ అభివృద్ధి రంగాలలో అనేక కార్యక్రమాలను అమలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసి, పునరుత్పాదక శక్తి పై దృష్టి పెట్టారు.

**పురస్కారాలు, గుర్తింపు**

రతన్ టాటా అందుకున్న కొన్ని ముఖ్యమైన గౌరవాలలో... పద్మభూషణ్ (2000), పద్మ విభూషణ్ (2008), టైమ్ మ్యాగజైన్ "ప్రపంచ అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు" జాబితాలో స్థానం, అనేక విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్‌లు.

**వ్యక్తిత్వం, విలువలు**

రతన్ టాటా తన సాదాసీదా జీవనశైలికి ప్రసిద్ధి. ఆయన తక్కువ ఆర్భాటంతో జీవిస్తూ, సహజత్వాన్ని పాటించారు. న్యాయం, నైతికత, సమాజ సేవ పట్ల ఆయన చూపే ఆసక్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

రతన్ నవల్ టాటా, భారత వ్యాపార రంగానికి స్ఫూర్తినిచ్చిన ఒక దిగ్గజం. వ్యాపారంలో విజయం సాధించడం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేయడాన్ని కూడా ఆయన జీవన విధానంగా మార్చుకున్నారు.

ఆయన ఆదర్శాలు, ధైర్యం, సృజనాత్మకత భారతీయ పారిశ్రామిక రంగానికి, సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయి. రతన్ టాటా చేసిన కృషి తరతరాల పాటు ప్రజల మనసుల్లో నిలిచిపోతుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

### టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు



**తిరుపతి, డిసెంబర్ 27(నినాదం):** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టీటీడి ప్రకటన చేసింది. శ్రీవాణి టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ... ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే



**న్యూఢిల్లీ, డిసెంబర్ 27(నినాదం):** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నం దున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించింద న్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమా త్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొన సాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాం తియుత వాతావరణం మనకు చాలా కీలక మన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం

### 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ

**విశాఖపట్టణం,డిసెంబర్27(నినాదం):** విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వ హిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొం టారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయనున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపా లను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

### వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,డిసెంబర్27(నినాదం):** మిడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశం గా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యా లకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థి కంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్త వచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ పక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక పక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

### తెలంగాణలో చేనేత పరిశ్రమ

# కష్ట నష్టాలు ప్రభుత్వ చర్యలు





భారతదేశ జనాభాలో మూడింటి రెండు వంతుల మంది వ్యవసాయం ఆధారిత రంగాలపై తమ జీవన ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. దీని తర్వాత పెద్ద సెక్టార్ చేనేత పరిశ్రమ దేశంలో నేత పని వారి కష్టనష్టాలు ఎప్పటినుండో ఉన్నవే. 1890లో బొంబాయి ప్రెసిడెన్సీ చేనేత పరిశ్రమను వ్యవసాయం తర్వాత పెద్ద పరిశ్రమ గుర్తించింది. 1891 జనాభా గణాంకాల ప్రకారం బొంబాయి ప్రెసిడెన్సీలో నేత పని వారి జనాభా 440342 వీరిలో 104392 మంది దక్కన్ జిల్లాలకు చెందినవారు. నేత పని వారి సమస్యలను అప్పటి పాలకులు గుర్తించి పరిష్కరించడానికి ప్రయత్నించారు. చేనేత ఉత్పత్తులకు ధరణి నిర్ణయించడం రుణాలు ఇవ్వడం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టింది. అప్పట్లో కూడా చేనేత కార్మికులు వడ్డీ వ్యాపారులపై ఆధారపడేవారు. 1990 ల తర్వాత నూతన ఆర్థిక విధానాల ఫలితంగా చేనేత కార్మికులు మరింత సంక్షోభానికి లోనయ్యారు. 1980లో మధ్యకాలం నుండి నేత పని వారి స్థితి మరింత దిగజారింది .1985లో చేనేత మగ్గాలు 5.29 లక్షలు ఉండేవి. ఈ సంఖ్య 1998 నాటికి 2.12కి తగ్గిపోయింది. అప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 60,000 సాంప్రదాయక మగ్గాలు ఉండేవి. వీటిలో 60% కంటే ఎక్కువగా చిత్తూరు కరీంనగర్ నల్గొండ లాంటి ప్రధాన కేంద్రాల్లో ఉండేవి. ఇటీవల అధ్యయనాల ప్రకారం సిరిసిల్లలో పదివేల మరమగ్గాలలో 6000 మాత్రమే 20% తక్కువ సామర్థ్యంతో పని చేస్తున్నాయి. దేశంలో దాదాపు 30 మిలియన్ల మంది చేనేత సెక్టార్ పై ఆధారపడి జీవిస్తున్నారు. చేనేత వస్తువులకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం సంవత్సరానికి 60 వేల కోట్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తే చేనేత కార్మికులు మార్కెట్ డిమాండ్ ను సంపూర్ణంగా తీర్చి ఇవ్వగలుగుతారు. కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ చేనేత పనివారు 12.5 మిలియన్ల మంది పనిచేస్తున్నారు. భారతదేశంలో 38 లక్షల కంటే ఎక్కువ చేనేత మగ్గాలు ఉన్నాయి. వీటిలో ఈశాన్య ప్రాంతంలో 15 లక్షలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మూడు లక్షల మగ్గాలు ఉన్నాయి.

**తెలంగాణలో చేనేత పరిశ్రమ:** తెలంగాణలో పోచం పల్లి గద్వాల నారాయణపేట చేనేతకు ప్రసిద్ధిగాం చాయి. సహకార కేంద్రాలలో 82 వేల 435 చేనేత కార్మికులు నమోదు చేసుకున్నారు. 1,58,92 మంది సహకార కేంద్రాలకు బయట ఉన్నారు. రాష్ట్రంలో 48,9614 మరమగ్గాలు ఉన్నాయి.

**సహకార సంఘాలు:** టెక్స్టైల్ హ్యాండ్లూమ్ మంత్రిత్వ శాఖ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 475 రిజిస్టర్ రివర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. వీటిలో నూలు నేత సంఘాలు 20053, సిల్క్ 50, పాలిస్టర్ 44 టైలర్ పవర్ లూమ్ 128 ఇతర సంఘాలు చేనేత ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే అపెక్స్ ఆప్కో తదితర పరిశ్రమలు నెలకొని ఉన్నాయి.



**కేంద్ర రాష్ట్ర పథకాలు:** ప్రభుత్వ పథకాలు వ్యవసా యం నేతపని రంగాల పట్ల చూపిన అశ్రద్ధ నిర్లక్ష్యం ఫలితంగా తెలంగాణలో చేనేత పరిశ్రమ కూరుకపోయి ఉంది. చేనేత పని వారు ఎదుర్కొంటున్న సమస్యలలో పెట్టుబడులు పరపతి వనరులు మరమగ్గాల కోసం పోటీ మార్కెటింగ్ సౌకర్యాల కొరత మార్కెటింగ్ సహాయని అందించే యంత్రాంగాలు లేకపోవడం మొదలైన పేర్కొనవచ్చు. రైతుల ఆత్మహత్యల తర్వాత తెలంగాణలో నేత పని వాళ్ళ ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. అప్పటి ఆంధ్రప్రదేశ్లోని సిరిసిల్ల టెక్స్టైల్ పరిశ్రమ ఇందులో ప్రథమ స్థానంలో నిలి చింది. శ్రామికుల సంక్షోభాన్ని వారి సమస్యలను అ ర్థం చేసుకోవడంతో అవగాహన చేసుకోవచ్చు. సిరిసిల్ల నుండి చాలామంది శ్రామికులు ముంబై భీమండి తదితర ప్రాంతాలకు ఆకర్షితులయ్యారు. భీమండి ముంబైలోని మార్కెట్లో పతనం ఇవ్వడంతో ఈ ప్రవాసులు తిరిగి సిరిసిల్లకు వచ్చి తమ సాంప్రదాయక మగ్గాలతో పని ప్రారంభించారు. 1962లో తొలి మరమగ్గాలు ప్రారంభమయ్యాయి. ఫ్యూయల్ సార్ ఛార్జ్ అడ్జస్మెంట్లతో సంక్షోభం ప్రారంభ మైంది. 1991లో ఈ చేనేత పరి శ్రమను ప్రత్యక్షంగా ప్రభావితం చేసింది. సిరిసిల్లలో తక్కువరకం పాలిస్టర్ కాటన్ దుస్తులను ఉత్పత్తి చేస్తుంది. 34 వేల మర మగ్గాలలో 15 వేల మగ్గాల కేవలం పాలిస్టర్ దుస్తులను ఉత్పత్తి చేస్తుంది. ఈ సెక్టార్ పై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 10,000 మంది శ్రామికులు ఆధారపడి జీవిస్తున్నారు.

**చేనేత కార్మికుల పరిస్థితులు:** 1997 నుండి మరల మగ్గాల మార్కెట్ పతనం అవుతోం.ది నేత పనివారు దారిద్రరేఖ కింద మరీ దిగువన ఉన్నారు. మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం నియో లిబరల్ పాలసీలు నేత పని వారి పరిస్థితులను మరింత దుర్భరం చేశాయి. పేదరికంతో బాధపడుతున్న నేతపరి వారి కుటుంబాలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వారి ఆరోగ్యం కోసం ఇతర అవసరాల కోసం అప్పులు తీసుకుంటున్నారు. అప్పులు పెరిగి పెద్దవైన కొద్ది మరింత సంక్షోభంలోకి పడిపోయారు. నేత మగ్గాల స్థానంలో మరమగ్గాలు మరమగ్గాల స్థానంలో జట్ మగ్గాలు వచ్చాయి. ఈ మార్పు సూరత్ అహ్మదాబాద్ లో ఏర్పడింది. లిబరైజేషన్ ప్రక్రియ తర్వాత దేశంలోకి విదేశీ వస్త్రాలు రావడంతో నేత శ్రామికుడి స్థితి మరింత దిగజారిపోయింది. ఆప్కో పని చేయడం ఆగిపోయింది. జనతా క్లాత్ పథకం ఆగిపోయింది.

**ప్రభుత్వ చర్యలు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టాయి. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయింపు పెంచారు. 2007 నుంచి 208 లో ఇది 150 పాయింట్ 94 కో-ఆపరేటివ్ బ్యాంకులు చేనేత కార్మికులకు రుణాలు ఇచ్చాయి. నేత శ్రామికులు క్రెడిట్ కార్డులను పొందారు. అంతిఉదయ పథకం కింద బియ్యం కూడా పొందారు. సిరిసిల్లలో 25వేల మంది నేత పని వారు మర మగ్గం శ్రామికులకు తెలంగాణ ప్రభుత్వం 2 లక్షల ప్రకటించింది .ఈ జిల్లాలో 36 లక్షల మరమగ్గాలు 50 వేల మంది శ్రామికులు ఉన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సిరిసిల్లలోని లబ్ధిదారులందరికీ సంవత్సరం ప్రీమియం చెల్లిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా తక్షణమే నూలు సప్లై మార్కెట్ కోసం ఉత్పత్తి శ్రామికులకు సోషల్ సెక్యూరిటీ రుణమాఫీలపై చర్యలు తీసుకోవాలి. ఉచిత విద్య ఆరోగ్య సౌకర్యాలు నేత పని వారి నమ్మకాన్ని పెంచుతాయి. టెక్స్టైల్స్ కే పరిమితమైన మార్కెట్ను ప్రభుత్వం ఏర్పరచాలి. ప్రతి ప్రభుత్వం నేతపని వారికి మద్దతు ఇవ్వడంలో ఎక్కువ శ్రద్ధ చూపాలి. ప్రభుత్వ పథకాలు ఎక్కువ గా ప్రవేశ పెట్టాలి. అప్పుడే తెలంగాణ లో చేనేత పరిశ్రమ వృద్ధి చెం దు తుందనడంలో సందేహం లేదు.

**-పందిరి శ్రీనివాసులు**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ,**
**ఎంసీజే (జర్న లిజం)**
**పిజిడిసిజే( జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ**



### కాంగ్రెస్ పార్టీ స్థాపన...

# స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది




**డిసెంబర్ 28.. కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం**

భారత జాతీయ కాంగ్రెస్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అత్యంత ప్రభావ వంతమైన రాజకీయ సంస్థ. 1885 డిసెంబర్ 28న ఏర్పాటైన ఈ సంస్థ, దేశంలో రాజకీయ చైతన్యానికి, సామాజిక ఆర్థిక మార్పులకు కీలకంగా నిలిచింది. కాంగ్రెస్ స్థాపన, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది వేస్తూ, భారతీయుల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేసింది.

**వ్యవస్థాపన చరిత్ర**

భారత జాతీయ కాంగ్రెస్‌ను 1885 డిసెంబర్ 28న ముంబైలో గోకులదాస్ తేజ్‌పాల్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఆలన్ ఆక్టావియన్ హ్యూమ్ పార్టీ స్థాపనకు ప్రధాన రూపకర్త. ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశానికి దేశం నలుమూలల నుండి 72 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సంస్థ ప్రారంభ దశలో భారతీయుల సమస్యలను బ్రిటిష్ ప్రభుత్వానికి నివేదించడానికి ఒక వేదికగా పనిచేసింది.

భారత జాతీయ కాంగ్రెస్ ఉద్దేశాలు

**కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశలో నిర్దేశించుకున్న ముఖ్య ఉద్దేశాలు...**

**రాజకీయ చైతన్యం:** భారతీయులలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడం.

**హక్కుల పరిరక్షణ:** భారతీయుల హక్కులను బ్రిటిష్ ప్రభుత్వానికి వివరించి, రక్షించు కోవడం.

**సమావేశాల వేదిక:** దేశంలోని వివిధ ప్రాంతాల నాయకులను ఒక వేదికపైకి తీసుకు రావడం.

**సమాజ సేవ:** పేదల సమస్యలు, ఆర్థిక వివక్షను నాశనం చేయడం.

**స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పాత్ర...**

భారత జాతీయ కాంగ్రెస్ మూడు ప్రధాన దశల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి దోహదపడింది. **మితవాద దశ (1885-1905):** ఈ దశలో కాంగ్రెస్ పార్టీ శాంతియుత మార్గాల్లో బ్రిటిష్ ప్రభుత్వానికి మనుగడపై ఆవశ్యకమైన సమస్యలను తెలియజేసింది.

**ప్రముఖ మితవాద నేతలు:** దాదాభాయ్ నౌరోజీ, ఫిరోజ్ షా మెహతా, సురేంద్రనాథ్ బెనర్జీ.

**ముఖ్య ఉద్యమాలు:** బ్రిటిష్ అధికారుల వివక్షను ప్రశ్నించడం, పన్నుల వ్యతిరేకత.

**తీవ్రవాద దశ (1905-1919):**

1905లో బంగాల్ విభజన కాంగ్రెస్ లో తీవ్రవాద భావజాలం ఉద్భవానికి నాంది పలికింది.

**ప్రముఖ నేతలు:** బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్.

స్వదేశీ ఉద్యమం ప్రారంభించి బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించారు.

**గాంధీ యుగం (1920-1947)...**

మహాత్మా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఉద్యమం శాంతియుత నిరసనలతో గణనీయమైన ప్రాధాన్యం పొందింది.

**ప్రధాన ఉద్యమాలు...**

సహాయ నిరాకరణ ఉద్యమం: బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సహకారం నిలిపివేయడం.

**సివిల్ డిసొబిడియన్స్:** చౌరిచౌరా ఘటన, ఉప్పు సత్యాగ్రహం వంటి నిరసన ఉద్యమాలు.

**క్విట్ ఇండియా:** 1942లో పూర్తి స్వాతంత్ర్యం కోసం ఉద్యమం. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ 1947లో భారతదేశం స్వతంత్రం పొందిన తర్వాత, కాంగ్రెస్ పార్టీ దేశంలో పాలనాకర్తగా మారింది.

**జవహర్‌లాల్ నెహ్రూ:** మొదటి ప్రధాని హోదాలో, దేశానికి ఒక సాంకేతికత ఆధారిత భవిష్యత్‌ను ఆకారమిచ్చారు.

**సమగ్ర అభివృద్ధి:** పారిశ్రామికీకరణ, విద్యా రంగ అభివృద్ధి, పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ అభివృద్ధిని ప్రోత్సహించారు.

**సామాజిక న్యాయం:** కులవివక్షను తొలగించి సమానత్వాన్ని స్థాపించారు.

**కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం ప్రాముఖ్యత**

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్మరించుకోవడం, స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహోన్నత నాయకుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, దేశంలో రాజకీయ చైతన్యానికి కాంగ్రెస్ ప్రాధాన్యాన్ని గుర్తించడం, స్వాతంత్ర్య భారత నిర్మాణంలో కాంగ్రెస్ వేసిన పునాదులను గుర్తించడం.

**నేటి రాజకీయాల్లో కాంగ్రెస్**

స్వాతంత్ర్యం తరువాత కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ దేశ రాజకీయాలను ఆధిపత్యం చాటింది. 1984లో అత్యధిక మెజారిటీ సాధించి, 415 స్థానాలు గెలుచుకుంది. 2004లో యూపీఏ (యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్) ఏర్పాటుతో మరొక కీలక మలుపు తిరిగింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## వంట నూనెలను పదే పదే వేడి చేసి

# ఉపయోగిస్తున్నారా..?

**వంటలు చేయడానికి సాధారణంగా మనం వాడే పదార్థాల్లో నూనె కూడా ఒకటి. భారతీయ వంటకాల్లో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. పప్పు, పచ్చడి, పులుసు, కూర ఎలా ఏ వంటకాలు చేసినా మనం నూనెను ఉపయోగిస్తూ ఉంటాం. అలాగే మనం తినే చాలా రకాల చిరుతిండ్లు నూనెలో వేయించినవే. ఇక కొన్ని వంటకాలను డీప్ ఫ్రై చేస్తూ ఉంటాము. అలాగే వివిధ రకాల చిరుతిళ్లను కూడా నూనెలో వేసి వేయించి తింటూ ఉంటాం. వంటకాలు పూర్తి అయిన తరువాత ఈ డీప్ ఫ్రైకు వాడిన నూనెను చాలా మంది నిల్వ చేసుకుని మరలా ఉపయోగిస్తూ ఉంటారు. ఈ విధంగా మనలో చాలా మంది చేస్తూ ఉంటారు. అయిన వాడిన నూనెను తిరిగి వాడడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. భారతదేశంలో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. కనుక నూనెను తిరిగి వాడడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.**



**అనేక రోగాలకు కారణం..**

నూనెను పదే పదే వేడి చేయడం వల్ల వాటిలో విష పదార్థాలు ఏర్పడతాయి. ఇవి శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని తీవ్రమైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడేలా చేస్తాయని వారు తెలియజేస్తున్నారు. భారతీయుల ఇండ్లల్లో నూనెను మరలా మరలా వాడడం మనం చూస్తూనే ఉంటాం. ఇలా చేయడం వల్ల కొవ్వు ఆమ్లాలు విచ్చనమై ఫ్రీరాడికల్స్ ను విడుదల చేస్తాయి. నూనెను ఎంత ఎక్కువగా వేడి చేస్తే ఫ్రీరాడికల్స్ అంత ఎక్కువగా విడుదల అవుతాయి. ఫ్రీరాడికల్స్ శరీరం పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ ను పెంచడంలో, ట్రైగ్లిజరైడ్స్ ను పెంచడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని పెంచడంలో, వాపులను ప్రేరేపించడంలో, ఇన్సులిన్ నిరోధకతను పెంచడంలో ఫ్రీరాడికల్స్ పాత్ర ఎంతో ఉంది. కాలక్రమేణా ఇది గుండె జబ్బులు, డయాబెటిస్, ఫ్యాటీ లివర్, క్యాన్సర్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది.

**ఈ తప్పు చేయవద్దు..**

అలాగే కొందరు వాడిన నూనెను నిల్వ చేయడంలో కూడా తప్పులు చేస్తూ ఉంటారు. వాడిన నూనెపై మూత ను సరిగ్గా ఉంచరు. దీని వల్ల ఆక్సీకరణం త్వరగా జరిగి ఫ్రీరాడికల్స్ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. కనుక వాడిన నూనెను మూత ఉంచిన డబ్బాలో పోసి చల్లటి, చీకటి ప్రదేశాల్లో ఉంచి మాత్రమే నిల్వ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆక్సీకరణ తగ్గుతుంది. ఫ్రీరాడికల్స్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇక వాడిన నూనెను మరలా వాడాలి అనుకునే వారు దీనిని తాజా నూనెతో కలిపి వాడడం మంచిది. ఇలా చేయడం వల్ల నూనె ఎక్కువగా విషపూరితం అవ్వదు. కానీ దానిలో ఉండే హానికారక సమ్మేళనాలు తగ్గవు. నూనెను మరలా వాడడం వల్ల దానిలో ఉండే పోషకాలు కూడా తగ్గుతాయి.

**వీటిని వాడితే మంచిది..**

పొట్ట, గుండెతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా తీవ్ర హాని కలుగుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కనుక వాడిన నూనెను మరలా వాడకపోవడమే మంచిదని వారు సలహా ఇస్తున్నారు. అలాగే చాలా మంది వంటల్లో పొద్దుతిరుగుడు నూనెను వాడుతూ ఉంటారు. దీనికి బదులుగా పల్లి నూనె, ఆవాల నూనె, కొబ్బరి నూనె, నెయ్యి వంటి వాటిని ఉపయోగించడం మంచిదని అలాగే నెలకొకసారి తీసుకునే నూనెలను మార్చాలని వారు చెబుతున్నారు. ఏదో ఒకే రకమైన నూనెపై అతిగా ఆధారపడడం కూడా మంచిది కాదని వారు సూచిస్తున్నారు.

## పెసర మొలకల పరాఠా



కావలసిన పదార్థాలు
పెసర మొలకలు: పెద్దకప్పు
అల్లం: చిన్న ముక్క
పచ్చిమిర్చి: నాలుగైదు
గోధుమ పిండి: ఒకటిన్నర కప్పు
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు: తగినంత
ధనియాల పొడి: అరస్పూను
కొత్తిమీర: పెద్ద కట్ట
జీలకర్ర: అరస్పూను
నిమ్మరసం: కొద్దిగా

**తయారు చేసే విధానం...**


ముందుగా పెసర మొలకల్లో అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర వేసి కచ్చాపచ్చాగా రుబ్బి పక్కన పెట్టుకోవాలి. కొత్తిమీరను సన్నగా తరుక్కోవాలి. ఇది సుమారు కప్పుడు అయితే బాగుంటుంది. ఇప్పుడు కాస్త పెద్ద గిన్నెలోకి గోధుమ పిండి, టేబుల్ స్పూన్ నూనె, ఉప్పు, ధనియాల పొడి వేసి, తరిగి పెట్టుకున్న కొత్తిమీరను కూడా సమంగా చల్లుకొని కాసిన్ని నీళ్లు పోసి చపాతీ పిండిలా బాగా కలుపుకోవాలి. ఈ పిండిలో కాస్త నిమ్మరసం కూడా జోడిస్తే పులుపు కలిసి రుచిగా ఉంటుంది. ఈ ఫ్లేవర్ నచ్చదు అనుకున్న వాళ్లు ఇది కలపకుండా ఉంటే సరి! పిండి కలపడం పూర్తయ్యాక దాన్ని ఉండలు చేసుకొని, గుండ్రంగా రొట్టెల్లా ఒత్తుకొని పొయ్యి మీద పెనం పెట్టి సన్నటి మంట మీద ఎర్రగా కాల్చుకుంటే... మృదువుగా కరకరలాడే పెసర పరాఠా సిద్ధమైపోతుంది. కొద్దిగా పెరుగుతోనో, నచ్చిన పచ్చడితోనో నంచుకు తినడమే తరువాయి!

## మూత్ర పిండాల్లో అసలు రాళ్లు

# ఎలా ఏర్పడుతాయి..?

## ఉంటే కనిపించే సంకేతాలు ఏమిటి..?

మన శరీరంలోని అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. శరీర ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తాన్ని వడకట్టడంలో, శరీరం నుండి వ్యర్థాలను, అదనంగా ఉన్న నీటిని తొలగించడంలో, శరీరంలో ఎలక్ట్రోలైట్ ల స్థాయిలను అదుపులో ఉంచడం లో మూత్రపిండాలు మనకు సహాయపడతాయి. అంతేకాకుండా ఎముకల ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణ, ఎర్ర రక్తకణాల తయారీకి అవసరమయ్యే హార్మోన్లను కూడా మూత్రపిండాలు విడుదల చేస్తాయి. మూత్రపిండాలు అనేక విధులను నిర్వర్తించినప్పటికీ వాటి ముఖ్య విధి మాత్రం రక్తాన్ని వడకట్టడమే. ధమని నుండి రక్తం మూత్రపిండాల్లో ఉండే నెఫ్రాన్లలోకి ప్రవేశిస్తుంది. గ్లోమెరులర్ వడపోత అనే సంక్లిష్ట ప్రక్రియ ద్వారా ఇక్కడ రక్తం వడకట్టబడుతుంది. వ్యర్థ పదార్థాలు, అదనంగా ఉండే నీరు శరీరం నుండి మూత్రం ద్వారా బయటకు పంపబడతాయి.



**మూత్రంలో రక్తం వస్తే..**

ఇలా రక్తాన్ని వడకట్టినప్పుడు మూత్రపిండాల్లో వ్యర్థ పదార్థాలు, ఖనిజాలు పేరుకుపోతాయి. ఇవి గట్టి పడి రాళ్లలాగా మారతాయి. వీటినే మూత్రపిండాల్లో రాళ్లు అంటారు. ఈ సమస్యతో మనలో చాలా మంది బాధపడుతూ ఉంటారు. అయితే కొందరికి మాత్రం వారికి మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నాయన్న సంగతే తెలియదు. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలను చూపిస్తుంది. ఈ సంకేతాలను బట్టి మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నాయని గ్రహించాలి. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నప్పుడు శరీరం చూపించే అసాధారణ సంకేతాల వివరాలను వైద్యులు వెల్లడిస్తున్నారు. మూత్రంలో రక్తం.. ఈ లక్షణాన్ని హెమటూరియా అని పిలుస్తారు. రాళ్లు కదిలి మూత్రనాళం పొరకు రాపిడి కలిగినప్పుడు రక్తస్రావం జరుగుతుంది. ఇది తీవ్రమైన సమస్య కానప్పటికీ అంతర్లీన అనారోగ్య సమస్యలను సూచిస్తుంది. కనుక మూత్రంలో రక్తం గమనించిన వెంటనే వైద్యున్ని సంప్రదించడం మంచిది.

**అసౌకర్యంగా..**

మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నప్పుడు మూత్ర విసర్జన సమయంలో చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పిగా కూడా ఉంటుంది. ఇది సాధారణం కానందున వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. మూత్రపిండాల్లో రాళ్లు కొన్నిసార్లు మూత్రనాళాల్లో ఇన్ఫెక్షన్ కు దారి తీస్తాయి. దీంతో జ్వరం వచ్చే అవకాశం ఉంటుంది. కనుక జ్వరానికి గల కారణాన్ని అంచనా వేయడం కూడా చాలా ముఖ్యం. అలాగే మూత్రపిండాల్లో రాళ్లు ఉండడం వల్ల దుర్వాసనతో కూడిన మూత్రం వస్తుంది. మూత్రనాళాల్లో బ్యాక్టీరియా ఎక్కువగా ఉండడమే దీనికి కారణం. కనుక మూత్ర విసర్జన సమయంలో మూత్రాన్ని గమనించడం కూడా చాలా ముఖ్యం. మూత్రపిండాల్లో రాళ్లు ఉండడం వల్ల నీరసం ఎక్కువగా ఉంటుంది. చిన్న పనిచేసినప్పటికీ వెంటనే అలసిపోతుంటారు. కనుక తరచూ నీరసం, అలసట వంటి సమస్యలతో బాధపడే వారు వైద్యున్ని సంప్రదించి అలసటకు గల కారణాలను తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం.


**తరచూ తిమ్మిర్లు వస్తే..**

మూత్రనాళాల్లో ఉండే నరాలను మూత్రపిండాల్లో ఉండే రాళ్లు ప్రభావితం చేస్తాయి. దీంతో కాళ్లు, వీపు, తొడలు, గజ్జలు వంటి భాగాల్లో తిమ్మిర్లు ఎక్కువగా వస్తూ ఉంటాయి. తరచూ తిమ్మిర్లు రావడం అసాధారణ లక్షణం కాదు. కాబట్టి జాగ్రత్త వహించడం అవసరం. మూత్రనాళాల్లో ఉండే నరాలపై రాళ్లు ఒత్తిడిని కలిగించినప్పుడు కూర్చోవడానికి, ఎక్కువసేపు నడవడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. నిలబడడం కూడా కొన్నిసార్లు కష్టతరంగా మారుతుంది. ఇటువంటి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యున్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటేనే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కనుక మూత్రపిండాల పనితీరును వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం.

## మార్కెట్

**సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌ని వెనక్కి నెట్టి రిచ్‌లిస్ట్‌లో**

## అగ్రస్థానంలో నిలిచిన జయశ్రీ ఉల్లాల్



ప్రపంచ టెక్ రంగంలో అత్యంత సంపన్న సీఈవోలు ఎవరంటే ముందుగా గుర్తొచ్చే పేర్లు భారత సంతతికి చెందిన సత్య నాదెళ్ల సుందర్ పిచాయ్ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరూ టెక్ రంగంలో భారత సంతతికి చెందిన అత్యంత సంపన్న ఎగ్జిక్యూటివ్‌లుగా కొనసాగుతున్నారు. అయితే, ప్రస్తుతం ఆ స్థానాన్ని వారు కోల్పోయారు. తాజా నివేదికల ప్రకారం ఈ ఇద్దరినీ వెనక్కి నెట్టి అరిస్టా నెట్‌వర్క్స్ ప్రెసిడెంట్, సీఈవో జయశ్రీ ఉల్లాల్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. హురిన్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం.. టెక్ సీఈవోల్లో జయశ్రీ ఉల్లాల్ అత్యంత సంపన్నురాలిగా నిలిచారు. రూ.50,170 కోట్ల నికర విలువతో ఉల్లాల్ అగ్రస్థానంలో నిలిచారు. ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల రూ.9,770 కోట్ల నికర విలువతో రెండోస్థానంలో నిలవగా.. రూ. 5,810 కోట్లతో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఏడో స్థానాన్ని సరిపెట్టుకున్నారు.

**ఎవరీ జయశ్రీ ఉల్లాల్...** పలు నివేదికల ప్రకారం.. ఉల్లాల్ 1961, మార్చి 27న లండన్‌లో భారత సంతతికి చెందిన హిందూ కుటుంబంలో జన్మించారు. అయితే ఐదేళ్ల వయసులో ఆమె కుటుంబం భారత్‌కు వలస వచ్చేసింది. ఆమె తండ్రి ఒక భౌతిక శాస్త్రవేత్త. ఆయన ఐఐటీల ఏర్పాటులో కీలక పాత్ర పోషించినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. జయశ్రీ న్యూఢిల్లీలోని కాన్వెంట్ ఆఫ్ జీసెస్ అండ్ మేరీలో పాఠశాల విద్యను అభ్యసించారు. అనంతరం తండ్రి ఉద్యోగరీత్యా శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లారు. అక్కడ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు జయశ్రీ. కెరీర్ తొలినాళ్లలో పలు సంస్థల్లో పనిచేసిన జయశ్రీ.. 2008 నుంచి కంప్యూటర్ నెట్‌వర్కింగ్ సంస్థ అయిన అరిస్టా నెట్‌వర్క్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం 2024లో కంపెనీ ఆదాయం 7 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం అధికం. కంపెనీ స్టాక్‌లో

# జెప్టో రూ.11వేల కోట్ల ఐపీఓ.. సెబీకి ముసాయిదా పత్రాలు

ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో రూ.11వేల కోట్ల పబ్లిక్ ఇష్యూ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. ఇందుకోసం కాన్ఫిడెన్షియల్ ఫైలింగ్ మార్గాన్ని ఎంచుకుంది. ఐపీఓలో భాగంగా ఫ్రెష్ ఇష్యూతో పాటు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఈ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు వాటాలు విక్రయించనున్నారు. 2020లో అదిత్‌పలిచా, కైవల్య వోహ్రా తొలుత కిరాణాకార్ట్ పేరుతో దీన్ని స్థాపించారు. 45 నిమిషాల్లో డెలివరీ సేవలకు శ్రీకారం చుట్టారు. తర్వాత సొంతంగా డార్క్ స్టోర్లు ఏర్పాటు చేసుకుని 10 నిమిషాల్లో డెలివరీ సేవలకు శ్రీకారం చుట్టారు. అదే తర్వాతి కాలంలో జెప్టోగా మారింది. తొలుత ముంబయిలో ఈ సేవలను ప్రారంభించారు. తర్వాత దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలకు విస్తరించారు. ప్రస్తుతం జొమాటోకు చెందిన బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌తో జెప్టో పోటీ పడుతోంది. ఈ ఐపీఓకు మోర్గాన్‌స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌ఎస్‌బీసీ, గోల్డ్‌మన్ శాక్స్, జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. క్విక్ కంపెనీ విభాగంలో ఐపీఓకు వస్తున్న తొలి కంపెనీ ఇదే. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో ఐపీఓకు వచ్చే అవకాశం ఉంది.

**ఎందుకీ 'రహస్యం'?..** ఐపీఓకు దరఖాస్తు కోసం ప్రాథమిక పత్రాలను సమర్పించేందుకు అనుమతించిన ప్రత్యామ్నాయ మార్గమే ఈ 'కాన్ఫిడెన్షియల్ ఫైలింగ్'. సెబీ దీన్ని 2022లో ప్రవేశపెట్టింది. సాధారణంగా ఐపీఓకు దరఖాస్తు చేస్తున్నప్పుడే ప్రాథమిక పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తారు. కాన్ఫిడెన్షియల్ రూట్‌లో ఎలాంటి సమాచారాన్ని బయటకు పొక్కనివ్వరు. సెబీ క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా సవరణలు సూచిస్తే కంపెనీ వాటిని పూర్తి చేస్తుంది. తర్వాత ఐపీఓ తేదీ, ధరల శ్రేణి సహా ఇతర వివరాలను నిర్ణయించిన తర్వాత ప్రాథమిక పత్రాలను పబ్లిక్‌కు అందుబాటులో ఉంచుతారు. దీనివల్ల పోటీదారులకు మేలు చేకూర్చే సున్నితమైన సమాచారమేదీ బయటకు రాదు. ఐపీఓకి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఏమైనా అభ్యంతరాలుంటే సెబీ తెలియజేస్తుంది. కంపెనీ వాటిని సవరించి మరోసారి పత్రాలను సమర్పిస్తుంది. దీనివల్ల ఇన్వెస్టర్లలో సందేహాలకు ఆస్కారం ఉండదు. గతంలో టాటా ప్లే, స్విగ్గీ, ఓయో, ఫిజిక్స్ వాలా, టాటా క్యాపిటల్ ఇదే మార్గాన్ని ఎంచుకున్నాయి.




## ఒక్కరోజే రూ.11 వేలు పెరిగిన కిలో వెండి ధర

### లక్షన్నరకు చేరువలో బంగారం





బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వరుసగా రెండో రోజైన శనివారం మరో ఆల్‌టైం హైకి చేరుకున్నాయి. ముఖ్యంగా వెండి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఇవాళ ఒక్కరోజే కేజీ వెండిపై రూ.11 వేలు పెరిగి రెండున్నర లక్షలు దాటింది. శనివారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2.51 లక్షలకు చేరింది. అటు బంగారం ధరలు కూడా పెరిగాయి. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,000 పలుకుతోంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,32,410కి చేరింది. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ నెలకొనడంతో ధరలు భారీగా పుంజుకుంటున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు తులం బంగారం రూ.63,350 లేదా 80.24 శాతం పెరిగింది. డిసెంబర్ 31, 2024న ధర రూ.78,950గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 50.87 డాలర్లు లేదా 1.13 శాతం ఎగబాకి 4,530.42 డాలర్లు పలికింది. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు దూసుకుపోతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అలాగే ఔన్స్ వెండి తొలిసారిగా 75 డాలర్ల మార్క్‌ను దాటింది. ప్రస్తుతం ఔన్స్ వెండి 79.25 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# సైబర్ దాడి నిందితుడి అరెస్టు

## హైదరాబాద్ పోలీసులకు అమెరికన్ సీఈఓ కృతజ్ఞతలు

క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫామ్ కాయిన్ బేస్ సీఈఓ బ్రాయన్ ఆర్మ్‌స్ట్రాంగ్ హైదరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాయిన్‌బేస్‌పై జరిగిన హ్యాకింగ్ ఘటనలో నిందితుడు భారత్‌లో అరెస్టు కావడంతో ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో క్రిప్టో కరెన్సీ సంస్థ కాయిన్‌బేస్‌పై సైబర్‌దాడి జరిగింది. కస్టమర్ల డేటాను దొంగిలించేందుకు హ్యాకర్లు యూఎస్ వెలుపల ఉన్న సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తులకు లంచం ఇచ్చారని ఆ సమయంలో కాయిన్‌బేస్ వెల్లడించింది. హ్యాకర్లు 20 మిలియన్ల డాలర్లు డిమాండ్ చేశారని పేర్కొంది. ఈ హ్యాకింగ్ వల్ల సంస్థకు 400 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లి ఉండొచ్చని అంచనా వేసింది. "బాధ్యులకు కఠినశిక్ష పడేలా దర్యాప్తు సంస్థలతో కలిసి పనిచేస్తాం. హ్యాకర్లు డిమాండ్ చేసిన మొత్తాన్ని ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వబోం. ఈ ఘటన వల్ల కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. మోసపోయిన వారికి పరిహారం చెల్లిస్తాం" అని సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే భారత్‌లో ఓ




మాజీ ఏజెంట్‌ను అరెస్టు చేశారు. "హైదాబాద్ పోలీసులకు ధన్యవాదాలు. హ్యాకర్లకు సహకరించిన మిగతావారికి ఇదే పరిస్థితి రానుంది" అని సీఈఓ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# ఆల్‌టైమ్ హైకి చేరుకున్న బంగారం ధరలు..

## తులం ధర 1.42 లక్షలు

బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. శుక్రవారం మరో ఆల్‌టైం హైకి చేరుకున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ నెలకొనడంతో ధరలు భారీగా పుంజుకుంటున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఇక పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.2,36,350ని తాకింది. రూ.9,350 అధికమైంది. గత నాలుగు రోజుల్లోనే ఏకంగా రూ.32,250 లేదా 15.8 శాతం ఎగబాకింది. ఈ నెల 19న కిలో ధర రూ.2,04,100గా ఉన్నది. ఈ ఏడాది ఇప్పటి వరకు కిలో వెండి ఏకంగా రూ.1,46,650 లేదా 163.5 శాతం ఎగబాకినట్టు అయింది. డిసెంబర్ 31, 2024న రూ.89,700గా ఉంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర మరో రూ.1,500 ఎగబాకి నూతన రికార్డు స్థాయి 1,42,300కి చేరుకున్నది. ఈ ఏడాది ఇప్పటి వరకు తులం బంగారం రూ.63,350 లేదా 80.24 శాతం పెరిగింది. డిసెంబర్ 31, 2024న ధర రూ.78,950గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 50.87 డాలర్లు లేదా 1.13 శాతం ఎగబాకి 4,530.42 డాలర్లు పలికింది. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు దూసుకుపోతున్నాయని షేర్‌ఖాన్ మిరాయ్ అసెట్ హెడ్ ప్రవీణ్ సింగ్ తెలిపారు. అలాగే ఔన్స్ వెండి తొలిసారిగా 75 డాలర్లు దాటింది.



## ఆశ్చర్యం.. ఒక్కరోజే రూ.20 వేలు పెరిగిన వెండి ధర..!

దేశంలో గత కొన్ని నెలలుగా వెండి, బంగారం ధరలు శరవేగంగా పెరుగుతున్నాయి. బంగారం కంటే వెండి మరింత వేగంగా పరుగులు తీస్తున్నది. ఇవాళ 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.1,200 పెరిగి రూ.1,41,220 చేరగా.. 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,28,350కి పెరిగింది. వెండి మాత్రం ఏకంగా రూ.20 వేలు పెరిగింది. కిలో వెండి ధర శుక్రవారం రూ.2.54 లక్షలు ఉండగా.. ఇవాళ నమ్మశక్యంకాని రీతిలో ఏకంగా రూ.20 వేలు పెరిగి రూ.2.74 లక్షలకు చేరుకుంది. శుక్రవారం కూడా వెండి ధర భారీగానే పెరిగింది. గురువారం కిలో వెండి ధర రూ.2.45 లక్షలు ఉండగా.. శుక్రవారం రూ.9 వేలు పెరిగి రూ.2.54 లక్షలకు పెరిగింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక హెచ్చుతగ్గులు లాంటి వివిధ సవాళ్ల కారణంగా వెండి, బంగారం తరచూ వాటి విలువను పెంచుకుంటున్నాయి. దాంతో తరతరాలుగా బంగారం, వెండి లోహాలు స్థిరమైన పెట్టుబడిగా పరిగణించబడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టాలనుకునే వారికి వెండి ఒక అద్భుతమైన ఎంపికగా మారింది. ఇవాళ వెండి ధర అమాంతం రూ.20 వేలు పెరగడం బులియన్ మార్కెట్ నిపుణులను కూడా ఆశ్చర్యపరుస్తోంది. భవిష్యత్తులో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



## భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, డిసెంబర్ 27 ( నినాదం) : 20 లక్షల రూపాయల నిధులతో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని విజయపూరి కాలని అలాగే సుభాస్ చంద్ర నగర్ లో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డీజీఎం సతీష్, బీఆర్ఎస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో అంగరంగ వైభవంగా.. అయ్యప్ప మండల పూజ

### విద్యుత్ కాంతులతో అయ్యప్ప ఆలయం .. అయ్యప్ప సేవలో తరించిన భక్తులు



జవహర్ నగర్, డిసెంబర్ 27 (నినాదం): పందల వాసా.... శబరి గిరీషా! ఎరిమేలి వాసా... శబరి గిరీషా! పల్లికట్టు శబరి మల క్కు! అంటూ అయ్యప్ప శరణాలతో బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ అయ్యప్ప ఆలయం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మండల పూజా కార్య క్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ ధర్మకర్త డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయమే గణపతి హెూమం, మధ్యాహ్నం అయ్యప్ప మహా పడిపూజ భజన కార్యక్రమం నిర్వహించి ఆ హరిహర సుతుని వేనోళ్ల కొనియాడారు. మధ్యాహ్నం మహా పడిపూజ అనంతరం భక్తులకు స్వాములకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్త రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప ఆశీస్సులతో జవహర్ నగర్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో భక్తి భావంతో మెలగాలని తేజో మూర్తి అయిన అయ్యప్ప ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలన్నారు. అయ్యప్ప దీవెనలతో ప్రతి సంవత్సరం మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దేవుని కటాక్షాలతో ఇప్పటి వరకు ఏ ఆటంకం లేకుండా ఈ దైవకార్యాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం భక్తుల కు స్వాములకు అల్పా హార కార్యక్రమాన్ని నిర్వహించి నిర్విఘ్నంగా మండల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వాములు దేవేందర్ రెడ్డి, పాండురంగం, చెన్నారెడ్డి, శ్రీమన్నారాయణ, బోయిన్పల్లి నరసిం హ, మహేష్ గుప్తా, బిక్షపతి, కిరణ్, భార్గవ్, గొడుగు వేణు, పల్లపు రవి, సిద్దేశ్వర్, శ్రీశైలం, జిట్టా శ్రీనివాస్, నరేష్, సంతోష్, నర్సింగ్ రావు, ప్రవీణ్ తదితరులు అయ్యప్ప సేవకులు, రామదండు భజన బృందం, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.

## కుత్బుల్లాపూర్ నూతన జోనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గుబ్బల లక్ష్మీనారాయణ



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం): డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా కొత్తగా డివిజన్లను పెంచుతూ నూతన జోనల్ కమిషనర్లను నియమించిన సందర్భంగా, కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నూతన జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ను సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ఇతర నేతలతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ జోన్ అభివృద్ధి దిశగా సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి, ప్రభాకర్, కిషోర్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగ రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



సిద్దిపేట (నంగునూరు)నినాదం : నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడు కలు అభిమానులు, కార్యకర్తల ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, నాయకుడికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో అభిమానులు,యువత పాల్గొని వంగ రాజేశ్వర్ రెడ్డి కి తమ అభిమా నాన్ని చాటారు. వారి సేవాభావాన్ని కొనియా డుతూ, ప్రజలతో కలిసి ఉండే నాయకుడిగా కొనసాగేలా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునాహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, అభిమానంతోనే తాను మరింత బాధ్యతతో సేవ చేయగలుగుతున్నానని పేర్కొన్నారు

## నార్సింగి, శంషాబాద్ డిసిలుగా కృష్ణమోహన్ రెడ్డి, సుమన్ రావు




రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (నినాదం) :

నార్సింగి డిప్యూటీ కమిషనర్ గా క ృష?మోహన్ రెడ్డి, శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ గా సుమన్ రావులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ గా కృష్ణమోహన్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ గా సుమన్ రావు బాధ్యతలునిర్వహించేవారు. ఈ రెండు మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిల విలీనం అయిన తర్వాత వారిని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వారు నూతన డిప్యూటీ కమిషనర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు . జిహెచ్ఎంసిలో డీలిమిటేషన్ లో భాగంగా నార్సింగి, మణికొండ, నెక్నాంపూర్, గండి పేట, కోకాపేట లను కలిపి ఐదు డివిజన్లతో ఏర్పడ్డ నార్సింగి సర్కిల్ 45ను మణికొండ పురపాలక సంఘం భవనంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



అల్వాల్, డిసెంబర్ 27 ( నినాదం) : ఆర్.కే. పురం ఫ్లైఓవర్ ఆర్ఓబి నిర్మాణంపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆర్.కే.పురం ఫ్లైఓవర్ ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆర్.కే.పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంతో ఇండ్లు, దుకాణాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని కలిసి, తమ ఇండ్లు కోల్పోకుండా ఫ్లైఓవర్‌ను డిజైనింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులతో కలిసి పరిశీలిస్తామని తెలిపారు . ప్రజల ప్రయోజనాలే ప్రథమ లక్ష్యంగా ఫ్లైఓవర్ డిజైన్ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఆర్.కే.పురం ఆర్మీ స్కూల్ నుండి మిలిటరీ హాస్పిటల్ సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డు వెడల్పు చేసి పొడిగించే అంశంపై అన్ని కోణాల్లో సవివరంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు దీరెకాలిక ప్రయోజనం చేకూరేలా, ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయే నిర్వాసితులను వ్యక్తిగతంగా కలిసి, ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందేలా పూర్తి స్థాయిలో క ృషి చేస్తానని, అలాగే పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ వి.బి. శ్రీనివాస్, జిహెచ్ఎంసి ప్రాజెక్టు అధికారులు ఏఈ ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, జే.కే. సాయి క ృష? గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కాలనీలు,

### మల్కాజ్‌గిరి జోన్ డీసీపీని కలిసిన ఎమ్మెల్యే



కాప్రా, డిసెంబర్ 27 (నినాదం) : రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ సిహెచ్ శ్రీధర్ ఐపీఎస్ ని కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా తిప్పర్తి యాదయ్య



అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం) :అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా తిప్పర్తి యాదయ్య పదవి బాధ్యతల స్వీకరించారు. నూతన బాధ్యతలుగా స్వీకరించిన డిసి తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్యం. మౌలిక వసతులు అభివృద్ధి. ప్రజా సమస్యల పరిష్కా రానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలను సమన్వం చేసుకుంటూ ప్రజా పాలన మరింత సమర్థవం తంగా సాగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరిక



సిద్దిపేట (దుబ్బాక)నినాదం:రాయపోల్ మండలం గొల్లపల్లి ఉదయపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూపాల్, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, వార్డు సభ్యులు సత్తయ్య, కనకయ్య, రవి, నాయకులు కుమార్, మహేష్, కనకయ్య స్వామి, నర్సింలు స్వామి తదితరులు హైదరాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు, సంక్షేమ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులందరూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తారని, అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లను పరశీలించిన జర్పుల లక్పతి నాయక్



మహేశ్వరం, డిసెంబర్ 27 ( నినాదం): కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ మండల పరిధిలోని గనుగుమర్ల తండా గ్రామంలో ప్రజాప్రభుత్వం ఇచ్చిన ఇంద్రమ్మ ఇల్లులకు పర్యలితున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి,ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్ ఈ సందర్భంగా గ్రామం లో ఉన్న ప్రజ సమాషాలను తెలుసుకున్నారు. అనతరం ఉప సర్పంచ్ లక్పతి నాయక్ మాట్లాడుతూ..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే సిడ్సి ప్రతేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి నేతృత్వంలో కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు అని అన్నారు. అందరి సహకారంతోనే అభివృద్ధి స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రఘు,పాండు నాయక్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫాక్స్ సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని జీడిమెట్ల వాసుల నిరసన డిమాండ్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ప్రాంతంలోని షాపూర్ నగర్ నుంచి జీడిమెట్ల మెయిన్ రోడ్ వరకు ఉన్న పైప్‌లైన్ రోడ్డుపై, ఫాక్స్ సాగర్ సర్‌ప్లస్ నాలా వెంబడి జి హెచ్ ఎం సి చేపట్టిన ఈపీసీ కాంట్రాక్ట్ ప్రకారం ప్రతిపాదించిన వంతెన నిర్మాణ రూపకల్పనపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్ వెడల్పు ఇప్పటికే 60 అడుగులు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన వంతెనను 50 అడుగుల వెడల్పుతో డబుల్ బ్రిడ్జ్‌గా నిర్మించాల్సిన అవసరం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబుల్ బ్రిడ్జ్‌కు బదులుగా 50 అడుగుల వెడల్పుతో నేరుగా (స్ట్రెట్ అలైన్‌మెంట్‌లో) వంతెన నిర్మిస్తే సరిపోతుందని వారు సూచిస్తున్నారు. ప్రస్తుత రూపకల్పన వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గృహాలు, ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదిత డిజైన్‌లో సర్వీస్ రోడ్డును కేవలం 4.5 మీటర్ల వెడల్పుకు పరిమితం చేయడం వల్ల సురక్షితమైన ద్విమార్గ వాహన రాకపోకలకు అవరోధం ఏర్పడుతుందని నివాసితులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఫైర్ ట్రక్కులు, అంబులెన్సులు, స్కూల్ బస్సులు వంటి అత్యవసర సేవల వాహనాలు వెళ్లడం అత్యంత కష్టతరంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి స్టీల్ గిర్డర్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ప్రజాధనం వృధా కావడమే కాకుండా, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగి స్థానిక పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఫాక్స్ సాగర్ నాలా దిగువన సుచిత్ర జంక్షన్ వద్ద ఉన్న విధంగా, ఇక్కడ కూడా గ్రౌండ్ లెవల్ వద్ద సరళమైన వంతెనను నిర్మించి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 600 అపార్ట్‌మెంట్ కుటుంబాల భద్రతతో పాటు, చుట్టుపక్కల ఉన్న చిన్న వ్యాపారాల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకుని జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే స్పందించి ప్రభావిత నివాసితులతో బహిరంగ సభ నిర్వహించాలని, ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతే వంతెన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ స్థానిక పార్టీ ముఖ్యఅతిలతో కలిసి బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి వంతెన ప్రస్తుత రూపకల్పన వల్ల స్థానిక ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, నివాసితుల అభ్యంతరాలు సూచనలను పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి,కార్పొరేటర్ రావుల శేషగిరి,మాజీ కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.వాసు,జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ ముదిరాజ్,సాయి ప్రతాప్,జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు విజయందర్ రెడ్డి,సతీష్ చక్రవర్తి,అరవింద్,సతీష్ గౌడ్,ఎశ్వంత్,శ్రవణ్ బోస్,శ్యామ్ కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసముతో ముందుకు సాగాలి



సిద్దిపేట( దుబ్బాక) నినాదం: మిరుదొడ్డి మండలం అందే ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అందే గ్రామాభివ ృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కవి రచయిత భగవాన్ రెడ్డి , ఫారెస్ట్ ఆఫీసర్ మల్లేశం హాజరయ్యారు. ఈ సందరరేగా వారు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడు తూ విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివ ృద్ధి చేసుకోవాలని సూచించా రు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చది వి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మంచిగా చదువుకొని, ఉన్నత ఉద్యోగంలో స్థిర పడాలని, అన్నారు. విద్యార్థుల్లో నేడు మొబైల్ వాడకం వలన విద్యార్థుల జీవితాలు నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులు మొబైల్ జోలికి వెళ్ళకూడదు అని , మనిషి మనుగడకు చదివే మూలమని అన్నారు. మండల విద్యాధికారి ప్రవీన్ బాబు మాట్లాడుతూ, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను స్థాయిలో ముందు ర్యాంక్ వచ్చే విధంగా ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. ఉపాధ్యాయులు సమష్టి కృషితో పదో తరగతి విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, రవీందర్ రెడ్డి, సర్పంచ్ యాదగిరి , ఉప సర్పంచ్ పర్శరాములు, సభ్యులు, ప్రవీణ్, అఖిల్ ,పోచయ్య, అందే ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి జీహెచ్ఎంసీలో సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

**ఆసుపత్రులు, స్కూల్ ఆవరణల్లో వీధి కుక్కలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.**

**పారిశుద్ధ్య పనులు ప్రభావవంతంగా జరిగేలా మానిటరింగ్ చేయాలి :**

**జెడ్‌సి, డిసి లకు కమిషనర్ ఆదేశం**



హైదరాబాద్, డిసెంబర్ 27, (నినాదం) : ఈ నెల 29 వ తేదీ నుంచి మరోసారి జీహెచ్ఎంసీ వ్యాప్తంగా సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర?న్ తెలిపారు. శనివారం సికింద్రాబాద్, మల్కాజ్ గిరి జోనల్ లలో కమిషనర్ ఆర్ వి సంబంధిత జోనల్ కమిషనర్ లు రవి కిరణ్ ,మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు ప్రభావవంతంగా జరిగేలా మానిటరింగ్ చేయాలనీ కమిషనర్ జెడ్ సి, డిసి లకు సూచించారు. ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ లో దీరకాలంగా పేరుకుపోయిన వ్యర్థాలు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సికింద్రాబాద్ జోనల్ పరిధిలోని గాంధీ ఆసుపత్రి , దాని చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజా భద్రత, పారిశుధ్యం , పాదచారుల మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిస్థితులను కమిషనర్ ఆర్ వి కర్ణన్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో వీధి కుక్కల సమస్యను కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ముఖ్యంగా పునరావాస కేంద్రాలకు తరలించబడిన కుక్కలు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఆసుపత్రి ప్రాంగణంలోకి తిరిగి ప్రవేశిస్తున్నట్లు కమిషనర్ గుర్తించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించడానికి చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ (సివిఓ), వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ తో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని కుక్కలను పట్టుకుని అనిమల్ కేర్ సెంటర్ లకు తరలించాలని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా , కుక్కల బెడద లేకుండా చూడాలని ఆదేశించారు. డిప్యూటీ డైరెక్టర్ స్థాయి వెటర్నరీ అధికారులు తమ పరిధిలోని అన్ని ఆసుపత్రులు, పాఠశాలలు, జనసమ్మర్దక ప్రదేశాలలో రోజువారీగా వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, వీధి కుక్కలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, జనసమ్మర్ధక ప్రదేశాలలో కుక్క కాటు ఘటనలు జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వీధి కుక్కల బెడద పై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పాదచారుల సౌకర్యాలను కమిషనర్ సమీక్షించారు. ఫుట్ పాత్ లపై పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడం ద్వారా ఫుట్‌పాత్‌లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. మల్కాజ్ గిరి జోనల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్ లో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లను కమిషనర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా మానిటర్ చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లను, వీధులను క్లీన్ గా ఉండేలా చూడాలన్నారు.

## ఘనంగా రోజరీ హై స్కూల్ వార్షికోత్సవం



అల్వాల్, డిసెంబర్27 (నినాదం) : రోజరీ హై స్కూల్ వెస్ట్ వెంకటాపురం 21వ వార్షికోత్సవ ఉత్సవమునకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరైనారు. స్కూల్ కరస్పాండెంట్ ఈఎస్ లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మావతి ఈగ లావణ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు సాంస్క ృతిక కార్యక్రమం లు చూపరులను ఆకట్టుకున్నాయి తదనంతరం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు

# కమీషనరేట్ వ్యాప్తంగా క్రైమ్ రేటు తగ్గుదల




**నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల రికార్డు**
**మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల**
**మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గింపు**
**సైబర్ నేరగాళ్ల నుండి రూ. 1.10 కోట్ల రికవరీ**
**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం)**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి గాను నేరాల నియంత్రణలో అద్భుతమైన ఫలితాలు సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైందని సీపీ వెల్లడించారు. ఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయి. ?మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయి. ఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వృద్ధి సాధించి, రూ. 2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ ఏడాది 2,437 ఫిర్యాదులు అందగా, అందులో 280 కేసులు నమోదు చేసి, బాధితులకు రూ. 1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. అలాగే, %జజు×=% పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి బాధితులకు అందజేశామని వివరించారు. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్, భరోసా కేంద్రాలు చురుగ్గా పనిచేశాయని సీపీ తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**శాంతిభద్రతల నిర్వహణ...**
2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని సీపీ పేర్కొన్నారు. శ్రీరామనవమి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను మతసామరస్యంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడంలో ప్రజల సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు..ట్రాఫిక్, **ప్రజా స్నేహిత పోలీసింగ్**
ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 3.83 లక్షల ఈ-చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని, దీనివల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని తెలిపారు. "ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగంతో కరీంనగర్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతాం. అని సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రవీందర్‌రావు లేఖతో సహకార 'బంకు'లకు అనుమతి

**దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ పంపులకు కమర్షియల్ పర్మిషన్**
**కరీంనగర్ డిసిసిబి చైర్మన్ పదవీ విరమణ కార్యక్రమంలో ఎంపీ ఈటల**
**అతీతంగా కొండూరుకు ఘనసన్మానం**




**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం):**
సహకార రంగంలో పనిచేస్తున్న పెట్రోల్ బంకులకు కమర్షియల్‌గా అనుమతి ఇవ్వాలని కొండూరు రవీందర్‌రావు కేంద్రానికి రాసిన లేఖతోనే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ పంప్లకు కమర్షియల్ అనుమతి వచ్చిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ గీతభవన్‌లో జరిగిన డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు పదవీ విరమణ కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. రవీందర్ రావు చేసిన సేవలకు యావత్ కరీంనగర్ జిల్లా రాజకీయాలకు అతీతంగా ఆయన్ను సన్మానించుకుంటున్నా మని చెప్పారు. 24 సంవత్సరాలుగా రాజకీయంగా ఈ జిల్లాతో తనకు ప్రత్యక్ష సంబంధం ఉందని పేర్కొన్నారు. రవీందర్ రావు ను తాను మొదటి రోజు నుంచి చూస్తున్నానని, డిసిసిబి ప్రగతిని ఏ రాజకీయ నాయకుడు కూడా ఒప్పుకోకుండా ఉండలేదని వెల్లడించారు. రవీందర్ రావుని సన్మానించుకోవడం భవిష్యత్తులో పనిచేసే వారికి స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ రూ.400 కోట్ల టర్నోవర్ నుంచి రూ.8 వేల కోట్ల టర్నోవర్‌కు ఎదిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ డైరీని ఖతం పట్టించాలని ప్రయత్నం చేసినప్పుడు పాడిపంట ఉండాలని తాను కొట్లాడానని, పాలు మహిళలకు ఆదాయం అందిస్తుందని చెప్పానని తెలిపారు. తక్షణమే మున్సిపల్, జిహెచ్ఎంసి, మండల పరిషత్, సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని ఎంపీ ఈటల కోరారు. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేనాటికి ఈ సహకార వ్యవస్థకు ఉరివేసి చంపేసే ప్రయత్నం జరిగిందని గుర్తుచేశారు. సహకార రంగాన్ని మూసివేయవద్దని ఆనాడు కొట్లాడిన వారిల్లో తాను కూడా ఒకడిని.. దానికి సానుకూలంగా స్పందించి సహకార వ్యవస్థను రాజశేఖర్ రెడ్డి బలోపేతం చేశారని తెలిపారు. సహకార వ్యవస్థ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె డి సి సి బ్యాంక్ తాజా మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ఆమోదానికి నిజమైన ముద్ర సర్పంచ్ ఎన్నికలు

**హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ హవా..**
**బీజేపీ,బీఆర్ఎస్‌లు ఒక్కటైనా కాంగ్రెస్ గెలుపును ఆపలేకపోయారు**



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో ఘన విజయం కొనసాగుతుందని దాంట్లో భాగంగా ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ పట్టణంలోని ఇందిరా భవన్ (డీసిసి) కార్యాలయంలో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బీసీ మంత్రిత్వ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం,ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ,శాసన మండలి సభ్యుడు వెంకట్,గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సుడా చైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులతో పాటు ఆయన హాజరయ్యారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నుండి అధిక స్థానంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎన్నికయ్యారని, నిధులు కేటాయించే విషయంలో ఎక్కువ నిధులు హుజురాబాద్ కేటాయించాలని కోరారు. హుజురాబాద్ లో ఇద్దరు ఎంపీలు,ఒక ఎమ్మెల్యే ఎన్ని ప్రచారాలు చేసినా కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఆపలేకపోయాయని,ఇదే స్ఫూర్తిని ప్రభుత్వం నుండి వచ్చే పనులను,సంక్షేమ పథకాలు ప్రజలు అందించేలా కృషి చేసేలా కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఎన్నికల తర్వాత పార్టీ నిర్మాణం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి

**-కాంగ్రెస్‌లో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్**
**-సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తాం**



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం):**
స్థానిక పోరు తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు పెరిగింది. తాజాగా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,హుజురాబాద్ లో ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని,గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం,ప్రణవ్ ను కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు రండి

**-ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు**



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం) :**
అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలకు రావాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం లకు ఆహ్వాన పత్రిక అందించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద ఆలయంగా పేరు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక వేడుకలను తిలకించడానికి నాయకులను ఆహ్వానించడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్లో నాయకులను కలిసి వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు మెమెంటో అందించి శాలువాతో సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, , ఎడ్ల కిషన్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**హాజరైన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం):**
ఆరోగ్యంగా ఉండడం ద్వారా రోజు వారి కార్యకలాపాలను చురుకుగా చేయగలుగుతామని, సమాజాభివృద్ధికి చేయూతనివ్వగలుగుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఎన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక 45వ డివిజన్లో ఎండి అజీమ్ ఆధ్వర్యంలో ప్రముఖ హాస్పిటల్ సన్ రైజ్ హాస్పిటల్ శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ ఏర్పాటు చేసినటువంటి ఉచిత వైద్య కంటి శిబిరం ప్రారంభ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకొని చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు . సమాజ హితమై కార్యక్రమాలు చేపడుతున్న అజీం గారిని ప్రత్యేకంగా అభినందించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని విష? గౌడ్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరవింద్ తోర్తి, ముక్కెర సతీష్ పాల్గొన్నారు

# కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాచరణ

**మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం**
**నగర వ్యాప్తంగా 66 డివిజన్లు 6 జోన్లుగా విభజన**
**జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం):**
కరీంనగర్: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ పటిష్టతకు పని చేయా లని అన్నారు . శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నగరానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసు కున్నారు.

**జోన్ల విభజన:** కరీంనగర్ పట్టణంలోని 66 డివిజన్లను 6 జోన్లుగా విభజించారు. ప్రతి జోన్ పరిధిలోకి 11 డివిజన్లు వస్తాయి.
**నూతన నియామకాలు:** ప్రతి జోన్‌కు ముగ్గురు సభ్యులను నియమించను న్నారు. ఇందులో ఒకరు జనరల్ సెక్రటరీగా, ఇద్దరు సెక్రటరీలుగా బాధ్యతలు నిర్వహిస్తారు.
**కార్యకర్తలకు గుర్తింపు:** పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే నిజాయితీ గల కార్యకర్తలకు పదవుల్లో పెద్దపీట వేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధులు నమ్మిండ్ల శ్రీనివాస్, రుద్ర సంతోష్, గౌస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, ఒడితల ప్రణవ్ ,నగర కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, పడాల రాహుల్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, సిరాజ్ హుస్సేన్, ఎస్ ఏ మోసిన్, అబ్దుల్ రహమాన్, చర్ల పద్మ, వెన్నం రజిత రెడ్డి, అహ్మద్ అలీ, కుర్ర పోచయ్య, లతోపాటు పలువురు నగర కాంగ్రెస్ నాయకులు, 66 డివిజన్ల అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ.. గజ.. భారీగా పెరిగిన చలి

**-జలుబు,దగ్గు తో ప్రజల అవస్థలు**



**వెల్గటూర్,డిసెంబర్27(నినాదం న్యూస్):**
గత కొన్ని రోజులుగా ఉమ్మడి మండలంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. చలి తీవ్రతకు ప్రజలు గజ గజ వణుకుతున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని,చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. రాబోయే రోజుల్లో ఉష్ో?గ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రతతో చిన్నారులు,వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. శరీరానికి వెచ్చగా ఉండే స్వెట్టర్ లు ధరించాలని చెబుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్య మార్పులతో పగటి వేళ,రాత్రి వేళల్లో ఉష్ో?గ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలితో జనం గజ గజ వణికి పోతున్నారు. డిసెంబర్ లో చలి తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దాదాపుగా నైరుతి రుతుపవనాలు తిరోగమనంతో మధ్యాహ్నం ఉష్ో?గ్రతలు పెరగడం వల్లే రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుంది. చలి తీవ్రత తో పాటు మంచు కూడా అదే స్థాయిలో కురవడం వల్ల పంటల సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చలి తీవ్రతతో నేల లోని సూక్ష్మ పోషకాలు సరైన మోతాదులో పంటలకు అందక పంటలు ఎరుపు వర?ంలోకి మారే అవకాశం ఉంది. ఈ రకమైన తెగుళ్ళు పత్తి పంటల పై అధికంగా ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అలాగే మిరప పంటలలో పూత,కాత రాలడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి. వాతావరణ మార్పుల వల్ల పలు సమస్యలకు దారి తీస్తోందని,రైతులు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులను సాధించ వచ్చంటున్నారు. అనూహ్యంగా పెరిగిన చలి తీవ్రత తో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

## మూడిళ్ల పూజారి
# ముగింపు కథ..!

**కొట్టి చంపిన మహిళ బంధువులు..!**
**ఒంటరైన భార్య..!**



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 27 నినాదం:**
కామం తురాణం న భయం న లజ్జ..! కామంతో కళ్ళు మూసుకుపోయి మహిళల జీవితాలతో చెలగాటమాడే కామాంధుడి ముగింపు కథ ఇది. కట్టుకున్న భార్య ఉండగా.. మరో మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకుని.. ఇంకో మహిళను లైన్ లో పెట్టబోయి ప్రాణాలు పోగొట్టుకున్న వ్యసనపరుడి కి ఆఖరి చరణం పాడారు. మహిళ బంధువుల చేతిలో దెబ్బలు తిని ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మహిళల బంధువులు కలిసి చేసిన దాడిలో వ్యక్తి మృతి సంబంధించి గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ 35 అనే వివాహితుడు. హైదరాబాదులోని లాల్ బజార్ సమీపంలో భార్యతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఓ ఫార్మసీ కంపెనీలో పని చేస్తున్నాడు . ఈ క్రమంలో జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన భైరవేణి సమత 30 అనే మహిళ మహేందర్ కు పరిచయమేర్పడింది. ఈ పరిచయం కాస్త ముదిరి మరో దారితీసింది. చాటింగులు ఫోటోలతో కాలం గిర్రున తిరిగింది. సమత అక్క గర్వందుల సంధ్య 39 జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో నివాసముంటుంది భర్త చనిపోగా కొడుకు(19 )కూతురు(20) ఉన్నారు కూతురు డిగ్రీ చదువుతుండగా కొడుకు కూడా డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నారు.. మహేందర్ సమితతో కలిసి సంధ్యతో కూడా చాటింగ్ చేస్తుండేవాడు. వీరిదంతా ఒకే సామాజిక వర్గం కావడంతో గ్రామస్తులు కూడా చుట్టాలనుకుని భావించారు. ఇంతలో సమిత పెళ్లి చేసుకోవడానికి ఉపక్రమిస్తుండగా మహేందర్ పెళ్లి చేసుకోవడం కుదరదని తనతోనే ఉండాలని తన వద్ద ఫోటోలు వీడియోలు ఉన్నాయని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. మహేందర్ కు ఆరు సంవత్సరాల క్రితం వివాహమై సంతానం లేదు . సమత అక్క సంధ్యతో కూడా చాటింగ్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సమత పెండ్లి విషయమై వివాదం జరగడంతో మహేందర్ ను లక్ష్మీపూర్ గ్రామానికి రావాలని కలిసి కూర్చుని మాట్లాడుకుందామని సమతా సంధ్యా పిలిచారు. . ఇది నమ్మిన మహేందర్ తన భార్యకు బయటికి వెళ్లి వస్తానని చెప్పి శుక్రవారం లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే సంధ్యా ,సమితలు బంధువులు కలిసి మహేందర్ కు దేహశుద్ధి చేయాలని నిర?యించుకున్నారు మహేందర్ రావడంతోనే తన సెల్ లో ఉన్న సమత ఫోటోలు వీడియోలు డిలీట్ చేయాలని ఫోన్ లాక్కొని పాస్వర్డ్ అడగగా మహేందర్ నిరాకరించడంతో తోపులాట మొదలైంది. సంధ్య బంధువులు కలిసి మహేం దర్‌ను తీవ్రంగా కొట్టడంతో తలకు బలమైన గాయం తగిలి మహేందర్ ను ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం):**
ఈ నెల 28,29 వ తేదీలలో తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో నారాయణఖేడ్ జిల్లా లో జరగనున్న 69 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-14(బాల బాలికల) హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఎ. హాస్య పటేల్ , ఎ.మోక్షజ్ఞ 8 వ తరగతి, పి. శౌర్యవన్ తేజ్ 7 వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష? తెలిపారు. అదేవిధంగా ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన అండర్-14 (బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు. యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు యస్. రాజు, అమరేందర్ లు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చెవులమద్ది శ్రీనివాస్



**మల్యాల ,డిసెంబర్ 27( నినాదం):**
మండలంలోని నూకపల్లి గ్రామ సర్పంచ్ చెవుల మద్ది శ్రీనివాస్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం కరీంనగర్ లోని ఇందిరా భవన్ లో జరిగిన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళన సభ సందర్భంగా మల్యాల మండల సర్పంచులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మల్యాల మండలం సర్పంచుల ఫోరం కార్యవర్గం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఫోరం అధ్యక్షుడిగా చెవుల మద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలుగా మరాఠీ సంధ్యారాణి, వకులభరణం మౌర్య ,ప్రధాన కార్యదర్శిగా జంగిలి, హను మంతు, సహాయ కార్యదర్శి గుర్రం విజయ్ కుమార్, కోశాధికారిగా బల్మూరి పాపారావు తదితరులు ఎన్నికయ్యారు.

# రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసినప్పుడే సర్పంచులు సక్సెస్

**ఎమ్మెల్యే, మేడిపల్లి సత్యం,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్, డిసెంబర్ 27 (నినాదం):**
కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ స్థాయిలో ఎన్నికకాబడిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించబడిన ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేయగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ లు సత్తు మల్లేష్, నాగుల సత్యనారాయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , ఆలోఫోర్స్ నరేందర్ రెడ్డి, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్ ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు..ప్రభుత్వం,పార్టీ మీకు అండగా ఉంది.కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రతినిధులుగా మీకు బాధ్యతలు ఉంటాయి.. గ్రామానికి సంబంధించిన అన్ని విషయాల్లో ప్రజలు మిమ్మల్ని చూస్తారు..ప్రభుత్వ పథకాలు రావడంలో ,ఇతర కష్టాల సమయంలో మీరు అండగా ఉండాలి.. రాబోయే ఎంపీటీసీ ,జడ్పీటీసీ సహకార సంఘాల, ఎన్నికల్లో శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఉండాలి, ఎన్నికలు జరగకుండా ఆగిపోయిన నిధులు వస్తాయి.. ముఖ్యమంత్రి గ్రామాలకు నిధులు ఇస్తామని చెప్పారు.. శాసన సభ్యుల నిధులు ఇస్తారు. వేసవి కాలంలో గ్రామాలకు తాగునీటి కి ఇబ్బందులు లేకుండా సమీక్ష చేసుకొని సమస్య పరిష్కారం చేసుకోవాలి. గ్రామాల్లో శానిటేషన్, స్ట్రీట్ లైట్స్,ప్లాంటేషన్ ,గ్రామాల్లో మౌలిక సదుపాయాలు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తుంది.. స్కూల్ లో విద్యార్థులు ,టీచర్లు వస్తున్నారా అని చూసుకోవాలి. మీ గ్రామాలకు ప్రైవేట్ పాఠశాల బస్సులు రాకుండా చూసుకొని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలి. మంచి అనుభవమున్న టీచర్లు ,మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం ది.మన జిల్లాకు సంబంధించిన కాళేశ్వరం కూలిపోతే ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని పక్కదారి పట్టిస్తున్నారు.మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారు.. పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.. పేరు తీసేసి జీ రామ్ జీ అని పేరు పెడుతున్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ ల పేర్లు వారి చరిష్మా చెరిపేయాలని చూస్తున్నారు..వాళ్ళు వేసిన ప్రాజెక్టులు, కేంద్ర సంస్థలు ,గరిభి హటావో లాంటి పథకాలు ఈ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాయి..జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడితే ఆయన ను చంపిన గాడ్సే ను ఆరాధిస్తున్నారు..

## మహబూబాబాద్ జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### దివంగత మంత్రి నూకల రామచంద్ర రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ





**మహబూబాబాద్, డిసెంబర్ 27(నినాదం):** శనివారం మహబూబాబాద్ పట్టణంలో 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రివర్యులు నూకల రామ చంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, సీతారాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బసవరాజు సారయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ శభరీష్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, శ్రీ నూకల రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో గులాబీ సునామి వచ్చింది

### బీఆర్ఎస్ సభలో ఉత్తేజిత ప్రసంగం చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**మహబూబాబాద్, డిసెంబర్ 27(నినాదం):** మానుకోటకు గులాబీ సునామీ వచ్చిందని, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిసి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడం జరిగిందన్నారు. ఈ సన్మానసభకు హాజరయ్యేందుకు ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు తదితర ప్రముఖులతో కలిసి విచ్చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర, తొర్రూరులలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ శివార్లలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావుల ఆధ్వర్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు.సభాస్థలి వద్ద గులాబీ కండువాలు ధరించిన వేలాది మంది పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, కేరింతలు కొడుతూ అపూర్వ స్వాగతం చెప్పారు.మాజీ



ఎంపీ మాలోతు కవిత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, గులాబీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే రానున్న అన్ని ఎన్నికల్లోనూ కూడా బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం ఖాయంగా కనిపిస్తున్నదన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిన్న మీటింగ్ పెట్టి మాట్లాడితేనే ముఖ్యమంత్రి, మంత్రులంతా భయపడిపోయి వరుసగా ప్రెస్ మీట్లు పెట్టారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేసీఆర్ మార్గదర్శనంలో మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్ ను అమెరికాలోని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు.తన ప్రతిభా పాటవాలతో ప్రజలందరి అభిమానాన్ని చూరగొన్న కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ప్రమాద స్థాయికి చేరిందని,అక్కడ రెండు రోజులు ఉంటే రోగాల బారినపడ్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్న మాటలను ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.దేశంలోని ఇతర అన్ని నగరాల కంటే హైదరాబాద్ వాతావరణం బాగుంటుందని,నివాసయోగ్యమైనదని ఎంపీ వద్దిరాజు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. ఇక ముందు జరిగే ఎన్నికలన్నీ కూడా పార్టీ గుర్తుతోనే జరుగుతాయని, అందరూ కూడా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, హరిప్రియ నాయక్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులను కేటీఆర్ తదితర ప్రముఖులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సంతను సద్వినియోగం చేసుకోవాలి



**మహాముత్తారం, డిసెంబర్ 27(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం సాయంత్రం 4గంటలకు వారంతపు సంత(కూరగాయల మార్కెట్)ను ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ అజ్మీరా దరంసింగ్. తెలిపారు. పెగడపల్లి, ప్రేమనగర్, కనకనూర్, సింగంపల్లి, రెడ్డిపల్లి, రేగులగూడెం, స్థంభంపల్లి సింగారం, నర్సింగాపూర్. మీనాజీపేట్, గ్రామపంచాయతీల మధ్యలో గల బోర్లగూడెంలో ప్రారంభించే సంత ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు భూపాలపల్లి, పసర సంతలకు వెళ్లి కూరగాయలు నిత్యాసర సరుకులు తెచ్చుకుంటున్నారని ప్రజల సౌకర్యం కోసం సంతను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులు సంత ప్రారంభోత్సవంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## అయ్యప్ప పడిపూజలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



**మహాదేవపూర్ డిసెంబర్ 27, (నినాదం):** రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల శీను బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చల్ల తిరుపతిరెడ్డి రమ దంపతుల ఆహ్వానం మేరకు వారి గృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నాగరాజుకు సన్మానం



**మిర్యాలగూడ డిసెంబర్ 27 (నినాదం):** మాడుగులపల్లి మండలం కనేకల్ గ్రామ సర్పంచ్ సంద్రాల నాగరాజుకు కనేకల్ హోమియోపతి మెడికల్ ఆఫీసర్ చందన సర్పంచ్ కి సన్మానం చేశారు అనంతరం అక్కడున్న సమస్యలపై సర్పంచ్ నాగరాజుకు కి వివరించారు అనంతరం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హోమియోపతి సిబ్బంది జోసెఫ్, రోజా, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి





### కలెక్టరేట్ ముట్టడిలో టియుడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా నాయకులు మంతెన సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లా జర్నలిస్టులు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 239 జీవో ఆధారంగా అర్హులైన జర్నలిస్టులు అందరికీ న్యాయబద్ధంగా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం 252 జీవో తీసుకువచ్చి అర్హులైన వారికి అన్యాయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. ఈ జీవో మూలంగా డెస్క్ జర్నలిస్టులకు, నియోజకవర్గ జర్నలిస్టులకు అలాగే ఒక్కో పత్రికకు జనాభా ఆధారంగా ఆయా మండలాలకు ఇవ్వాల్సిన అక్రిడేషన్ కార్డుల మంజూరులో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే 252 జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులు చేతబూని కలెక్టరేట్ గేటు ముందు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల సంపత్, శేఖర్ నాని, బండ మోహన్, తిక్క ప్రవీణ్, విజయ్ ,రడపాక రమేష్, జగన్, రాజశేఖర్, దేవేందర్, మహేందర్, నరేందర్, మధు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత దర్యాప్తుతోనే బాధితులకు న్యాయం

### నేరాల నియంత్రణలో సిబ్బంది పనితీరు బేష్

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రతి కేసులో నాణ్యమైన బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని జిల్లాలో నేర నియంత్రణ, శాంతి-భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవల విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరును అభినందనీయమన్నారు. దర్యాప్తు సక్రమంగా చేసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తి చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

### • కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 27 (నినాదం):** నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బిసి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం అకాడమీ జూన్ లో ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు,విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాలతో సహా పూర్తి చేయాలని ఇంజనీర్, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని,అలాగే పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, ఇంజినీర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫొటో లేకపోవడం సిగ్గుచేటు

### డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర సీఎం ఫొటో లేకవడం సిగ్గుచేటని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి తార్కానమని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.20 రోజులుగా అధికారులు రైతుల నుంచి ధాన్యం కొనకపోవడంతో అటు జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, పెబ్బేరు సింగిల్ విండో ఆఫీసుల వద్దకు శనివారం వెళ్లి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంలో ఆఫీసులో కనీసం సీఎం ఫొటో కూడా పెట్టలేదని అక్కడి సిబ్బందిని నిలదీశారు. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండంలం నాగరాల, పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామాల్లో రైతులను కలిశారు. 20 రోజులైనా ధాన్యం కొనడం లేదని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా ఆయన జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడగా నిర్లక్ష్య సమాధానాలు చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని అధికారికి చెబితే సీఎం అయితే భయపడాలా అనే సమాధానాలు చెప్పారని ఆయన అన్నారు. రైతులు తమ ధాన్యంలో మట్టి వస్తుందో లేదో మిల్లుల వద్దకు తీసుకెళ్లి చూపిస్తే అక్కడి మిల్లర్లు కొనవచ్చు అని చెబితేనే కొంటామని సమాధానం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతుల వద్ద ధాన్యం కొనాలని, అలాగే గవర్నమెంటు ఆఫీసుల్లో సీఎం ఫొటో పెట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకే వెళ్లాల్సివస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, అస్కని రమేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రావూరి రంగయ్య మెమోరియల్ క్లబ్ సేవలు అభినందనీయం

### కోదాడ తహసీల్దార్ వాజిద్



**కోదాడ/రూరల్ (నినాదం):** కోదాడ మండలం చిమ్మిరియాల గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు రావూరి రంగయ్య మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ తాహసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ మరియు ప్రింటర్ రావూరి రంగయ్య సతీమణి రావూరి లక్ష్మి అందజేశారు గతంలో గ్రామంలో స్ట్రీట్ లైట్లు పోలీస్ స్టేషన్ లో మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో కూర్చోవడానికి కుర్చీలు అందజేసినట్లు వారు తెలిపారు రాబోవు రోజుల్లో రావూరి రంగయ్య మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొత్త గురువయ్య అప్పారావు వీర ప్రసాద్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అన్యాయం చేస్తే సమాజమే సహించదు





### టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 27(నినాదం):** తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జా రీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252 ను వెంటనే సవరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలి స్ట్స్ టీయూడబ్ల్యూజే 143 జిల్లా అ ధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌ డ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్త ర్వులు 252 జీవో సవరణ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల గొండ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే విధంగా తీసుకొచ్చిన జీఓ 252లోని నిబంధనలను వెంట నే సవరించాలని డిమాండ్ చేశారు. జీ ఓ 252లో గజిబిజి నిబంధనల తో జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.'మీడియా అక్రిడిటేషన్ కార్డు - మీ డియా కార్డు' పేరుతో గందరగోళంకొత్త నిబంధనలతో 10 వేలకుపైగా అక్రిడిటేషన్ల కోత పడే ప్రమాదం ఉందని, రిపోర్టర్లు-డెస్క్ జర్నలిస్టుల మధ్య విభేదాలు సృ ష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. కేబుల్ ఛానెల్స్, పా ర్ట్‌టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరగనుందని, ఇండిపెండెంట్ జర్నలి స్టుల అనుభవం 10 నుంచి 15 ఏళ్ల కు పెంపుపై అభ్యంతరం వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జి ల్లా ప్రధాన కార్యదర్శులు వీరస్వా మి, శివకుమార్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్,అన్నబోయిన మ ట్టయ్య, మామిడి దుర్గా ప్రసాద్, బి.జనార్దన్ రెడ్డి, నాగేశ్వర్ రావు, మేకల వరుణమ్మ, సురేష్, లక్ష్మీనా రాయణ, సత్య విజయ్, గాదె రమే ష్, బొంగరాల మట్టయ్య,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు డు వెంకట్ రెడ్డి, గాలెంక గురుపా దం, రవికుమార్, లక్ష్మీనారాయణ, పోటో జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరమణ, ముచర్ల శ్రీనివాస్ గౌడ్, కారింగ్ శ్రీనివాస్ గౌ డ్, దండపల్లి రవికుమార్, మధు, డిజెటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పగ డా ల సురేష్, ప్రధాన కార్యదర్శి తాడిశె ట్టి లక్ష్మీ నారాయణ, సభ్యులు న రేందర్ రాజు, అజీజ్, నాగరాజు, సురేష్ వెంకటేశ్వర్లు జాకీర్, శ్రీనివా స్, సాయి, శీను, గిరి, టియూడబ్లు జే నియోజక అధ్యక్షులు లక్షణ్, కొ మ్ముగిరి, ప్రసన్న, ఆంజనేయులు, భిక్షం, వినోద్, సైదులు, జర్నలిస్టు లు, డెస్క్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**మహదేవపూర్ డిసెంబర్ 27, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉప సర్పంచ్ సభ్యులకు అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్, కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి కలికోట మహేష్, కలికోట వరప్రసాద్, చిటికేసి చక్రధర్, సిరిపురం శ్రీనివాస్, శివనాద్రి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం) :** సమాజంలో తమ వంతు సేవలందిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిస్వార్థ సేవకులని ప్రోగ్రాం ఆఫీసర్లు చీకూరి కృష్ణ , గోరంట్ల నవీన్ కుమార్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం సూర్యాపేట పట్టణం పిల్లలమర్రి గ్రామం లో గల చారిత్రాత్మక ఎరకేశ్వర ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా ఎన్ఎస్ఎస్ లో చేరడం ద్వారా సమాజం పట్ల బాధ్యత నాయకత్వ లక్షణాలు అలవరుతాయని అన్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో మొక్కలను నాటి రంగురంగుల ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్, రాణి, చైతన్య, అనురాధ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు పిల్లలను పంపాలి

### జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు నర్సిరెడ్డి



**మిర్యాలగూడ డిసెంబర్ 27(నినాదం):** అంగన్వాడి కేంద్రాల సేవలను సామాన్య, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు చిలక రంగారెడ్డి, యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు దారం మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో జరిగిన డిసెంబర్ నెల లెర్నింగ్ మేళాలో వారు పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించి పౌష్టికాహారం, ప్రీ స్కూలు ఎడ్యుకేషన్ పొందాలని కోరారు. పిల్లలకే కాక గర్భిణులు, బాలింతలు, కిషోరబాలికలు, దివ్యంగుల ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు. కార్యక్రమంలో పిల్లల తల్లులు మానస, వరలక్ష్మి, మమత, మౌనిక, పచైతన్య, ధరణి, స్వాతి అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, రామాంజమ్మ, రజిత, హెల్పర్లు వి.లక్ష్మి, గౌసియా బేగం పాల్గొన్నారు.

# అందరం కలుద్దాం.. బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

### • ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి




**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** అందరం కలుద్దాం.. బాల్యవివాహాలను నిర్మూలిద్దామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ కె.దివ్యభారతి అన్నారు. శనివారం పెబ్బేరు మండలం వైశాఖ పూర్ గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పెళ్లీడు వచ్చిన తర్వాతనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని ఆమె సూచించారు. బాల్యవివాహాలను నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఎక్కువగా చేస్తుంటారని, అటువంటి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం మజీదులు, దేవాలయాలు, చర్చిలు, గురుద్వారాలు, పాఠశాలలు, కళాశాలలు తదితరచోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే నివారించవచ్చని గుర్తు చేశారు. దీంతోపాటు బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. చిన్న వయసులో పిల్లలను పనిలో పెట్టవద్దని, వారిని చదివించాలని కోరారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక చిన్న పిల్లలను తల్లిదండ్రులు పనిలో పెడుతుంటారని, అటువంటి వారికి చదువుపై అవగాహన కల్పించాలని కోరారు. బాల్య వివాహాలు చేసిన, చిన్న పిల్లలను పనిలో పెట్టిన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని ఆమె చెప్పారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలనపై వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, జయమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**నూతన సర్పంచుల సన్మానంలో మంత్రి జూపల్లి**





**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 27.(నినాదం):** నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సర్పంచులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులకు ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ప్రజలు నమ్మకంతో గెలిపించిన సర్పంచులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీలకు నిధుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారదర్శకమైన పాలన ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. మహాత్మా గాంధీ కన్న కలల గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటంలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు భానూపూర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ, జిల్లా ఇన్చార్జులు రాంభూపాల్, అవేజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ ఆది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి విషయంలో ముందస్తు చర్యలు సర్పంచ్ లావణ్య శ్రీనివాస్



**నిర్మల్ ప్రతినిధి,(ముదోల్)డిసెంబర్ 27 (నినాదం) :** రానున్న వేసవి కాలం దృశ్య గ్రామంలో ఇంటింటికీ తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆష్ట సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ తెలిపారు. శనివారం ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామాన్ని పంచాయతీ రాజ్ ఏఈఈ హరిచందన సందర్శించారు. గ్రామంలో పేరుకుపోయిన నీటి సమస్య, లీకేజీలు, వాటర్‌లో ప్రెజర్ ఏరియాలో వాల్స్ ను అమర్చారు. నీటి సమస్య గ్రామంలో లేకుండా పరిష్కరించడానికి దశలవారీగా క ృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉప సర్పంచ్ సుర్గుల సావిత్ర కోటయ్య, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబారి భోజరెడ్డి ఎర్ర మల్లేష్,వార్డ్ సభ్యులు జ్యోతి దయాకర్, కనకపూర్ అనిల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి గల్లీలో అయ్యప్ప స్వామి పడిపూజ



**నిర్మల్ ప్రతినిధి,(ముధోల్)డిసెంబర్ 27:(నినాదాం) :** మండల కేంద్రమైన ముధోల్ లో మహాలక్ష్మి గల్లీలో గురు స్వామి పోతన్న యాదవ్ ఇంట్లో అయ్యప్ప పడిపూజను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామి విగ్రహాని కి పాలు, నెయ్యి, వివిధ రకాల పువ్వులతో ప్రత్యేకంగా అలంక రించారు. స్వామియే శరణం.. అయ్యప్ప శరణం అంటూ స్వా ములు భక్తి గీతాలను ఆలపిం చారు. ఈ పడిపూజ కార్యక్ర మానికి మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల నుండి అయ్యప్ప స్వా ములు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. అనంతరం మహా పడిపూ జ కార్యక్రమానికి వచ్చిన స్వా ములందరికీ బిక్షాను ఏర్పాటు చేశారు. ఈ పడిపూజలో స్వా ములు అనిల్,గంగాధర్, రోళ్ల బాలాజీ, దత్తు, రాజు,రమేష్, పవన్ తోపాటు గురుస్వాములు, అ య్యప్పస్వాములు పాల్గొన్నా రు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.సి.పి,రామ్ రెడ్డి

**పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీసులకు పలు సూచనలు**
**న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతత వాతావరణంలో నిర్వహించుకోవాలి**
**పెద్దపల్లి జిల్లా ప్రజలకు డి.సి.పి, విజ్ఞప్తి**





**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను డి.సి.పి, రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా డి.సి.పి,రాంరెడ్డి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని,శాంతి భద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే రాత్రి వేళల్లో డీ.జే సౌండ్ పెట్టి రోడ్లపై బైక్ పై త్రిబుల్ రైడ్ తరులను ఇబ్బందులు గురి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణరావు,రూరల్ ఎస్సై మల్లేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి వారి శోభాయాత్ర



**మంథని డిసెంబర్ 27 (నినాదం) :** మంథని పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి శనివారం ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు,పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ శివారులోని గోదావరి నదిలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి అయ్యప్ప దీక్షాపరులంతా కలసి చక్రస్నానాన్ని కన్నుల పండువగా జరిపించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన ప్రత్యేక రథంలో ఉంచి మంథని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లగా పట్టణంలోని మహిళలంతా హారతులతో స్వాగతం పలికారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పట్టణ పురవీదులు అన్ని స్వామియే అయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప అంటూ స్వామివారి నామస్మరణలతో మారు మ్రోగిపోయాయి. శోభాయమానంగా జరిగిన స్వామి వారి ఊరేగింపులో దేవాలయ అర్చకుడు నాగేశ్వరశర్మ, గురుస్వామి మియ్యాపురం భద్రయ్య, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నూకల శంకర్, దీక్షపరులు ఎమ్మెస్ రెడ్డి, మల్కా రామారావు, ఎల్లంకి వంశీ,జక్కుల చందు,కంది కృషా?రెడ్డి, మియ్యాపురం సదానందం. బోయిని పుల్లయ్య, జేజి బాబు, జంబోజు సమ్మయ్య, జంబోజు రమేష్, జితేందర్ రెడ్డి, పెండ్యాల శ్రీధర్, గంధం ఆంజనేయులు, మోరే సాయిరాం, చాట్లపల్లి తిరుపతి పటేల్, బుర్ర రాజు గౌడ్, బాల స్వాములు మోరే ఆరవ్,బండారి మణికంఠ అయ్యప్ప దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వం పట్ల విశ్వాసం.. రామగుండం ప్రజలు బీఆర్ఎస్ వైపు

**బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**



**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):** రామగుండం నియోజక వర్గ ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వానికే మద్దతు తెలుపుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆయన నూతన సంవత్సర క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాలనతో ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారని, ఇండ్లు, దుకాణాలు కూల్చివేతలతో ప్రజల మనసు దెబ్బతింటోందని ఆరోపించారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాడుతుందని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నోటీసులివ్వకుండా చిన్న వ్యాపారులపై అధికార యంత్రాంగం ఒత్తిడి తేవడం తగదని హెచ్చరించారు. అనంతరం టీఆర్డీ కార్పొరేషన్ అధ్యక్షుడు నీలం బిక్షపతి సహా పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష?, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చా.. విద్యార్థులకు మౌలిక వసతులకు కృషి చేశా..

**త్వరలో మంచినీటి ఎద్దడి నివారణకు కృషి..**
**విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటా..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు..**
**20 లక్షలతో అదరపుతరగతి గది ప్రారంభించిన ఎమ్మెల్యే.**





**సుల్తానాబాద్, డిసెంబర్ 26(నినాదం):** త సంవత్సరం మాట ఇచ్చా... విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించామని, మరిన్ని వసతులు కల్పించడమే లక్ష్యమని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఆదనపు తరగతిగది వాష్రూమ్స్ శనివారంస్థానిక నాయకు లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందరరే గా విద్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే కి ప్రత్యేక అ ధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగ తం పలికారు. స్వాగత న ృత్యంతో పాటు విద్యా ర్థినిలు చేసిన పిరమిడ్ను ఎమ్మెల్యే స్వయంగా వీ క్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పెద్ద పల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండలంలో ఉన్న కస్తూ రిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను క ల్పించేందుకు క ృషి చేస్తానని అని అన్నారు.రాను న్న విద్యా సంవత్సరంలో మరో 40 మంది విద్యా ర్థుల శాతాన్ని పెంచేందుకు క ృషి చేయాలని అన్నా రు. పాఠశాలలో మంచినీటి సౌకర్యంకు ఇబ్బంది లు ఉన్నాయనిఎమ్మెల్యేద ృష్టికి తీసుకువెళ్లగా త్వ రలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు క ృ షి చేస్తానని అన్నారు. పాఠశాలకు ఏ అవసరం వ చ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్న య్య, బొంతకుంటపల్లి సర్పంచ్ శ్రీ రంగారా వు, నర్సాయ పల్లె సర్పంచ్ జూపల్లి తిరుమల రా వు, నారాయణరావుపల్లి సర్పంచ్ నామని రాజిరె డ్డి, గర్రెపల్లి వీర గౌని రమేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్,కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత, విజయేందర్ రెడ్డి,లతో పా టు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలు వురు పాల్గొన్నారు.

## చామనపల్లిలో నట్టల మందు పంపిణీ




**ధర్మారం డిసెంబర్ 27 (నినాదం) :** మండలంలోని చామనపల్లి గ్రామములో ఈరోజు గొర్రెలు మేకల కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నట్టల మందును గొర్రెల మేకలకు మండల డాక్టర్ అజేయ్ కుమార్, జీవాలకు తాగించాడు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీగుళ్ల కవిత సతీష్ రెడ్డి,వార్డు సభ్యులు మందపెల్లి సాయిరాం,రాపెల్లి శ్రీకాంత్, బేధగం హారిక అంజన్న,తీగుళ్ల రవళి కిరణ్ రెడ్డి,దాసరి సాగర్,సొసైటి కమిటీ అధ్యక్షులు నిట్టు రాయలింగు, సభ్యులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమం



**ధర్మారావు, డిసెంబర్27 (నినాదం) :** మండలం లోని కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ లెర్నింగ్ మేళా వేడుకలో భాగంగా (ఈ.సి.సి ఈ) డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లలకు గ్రోత్ మాని టరింగ్ మరియు తల్లులకు అంగన్వాడీ కేంద్ర సేవల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, బాల్య వివాహా నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ .బానోత్ రాజ్య నాయక్, అంగన్వాడీ సూపర్వైజర్ కె. బ్లాండినా, అంగన్వాడీ టీచర్లు కె. మంగ రాణి, బి .రేణుక, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## బస్సు డిపోలో షార్ట్ సర్క్యూట్



**మంథని డిసెంబర్27 ( నినాదం) :** మంథని బస్ డిపోలో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగింది. డిపోలోని ఒక స్టోర్ రూమ్ లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో అప్రమత్తమైన మంథని ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ బస్ డిపోకు చేరుకుని మంటలను అదుపు చేశారు. డిపో లో పెట్రోల్/డీజిల్ బంక్ కూడా ఉంది. సమయానికి మంటలు అదుపు చేయడం వలన పెను ప్రమాదం తప్పింది. దాదాపు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరుగగా, 50 లక్షల వరకు కాపాడినట్లు అధికారులు అంచనా వేసినట్లు తెలుస్తోంది. పాత పేపర్లు కాలిపోయినట్లు పెద్దగా ఆస్తి నష్టం జరగలేదని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ ఆపరేషన్ లో మంథని అగ్నిమాపక అధికారి జె శివ శంకర వర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరుకు కల్వర్టులపై శ్రద్ధ చూపని మంత్రి

**పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాం...**
**నాడు ప్రతిపక్ష పాత్ర పోషించలే.. నేడు మంత్రిగా పని చేయలే**
**అందరూ కలిసి పనిచేస్తేనే సమాజం బాగుంటుంది**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని డిసెంబర్ 27 (నినాదం) :** ఇరుకు కల్వర్టులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కనీసం మంథని ఎమ్మెల్యే కల్వర్టులపై శ్రద్ధ చూపని దుస్థితి నెలకొందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి శివారులోని ఇరుకు కల్వర్టును పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మంథని ఎమ్మెల్యే గురించి తాము పదేపదే చెప్తున్నామని, ఈ ప్రాంతంపై, ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యేకు ప్రేమలేదని, మన గురించి ఏనాడు ఆలోచన చేయడని పదేపదే చెప్తున్నామని అన్నారు. ఇందుకు అడవిసోమన్‌పల్లి సమీపంలోని ఇరుకైక ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు నిదర్శనమన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము డీఎంఎఫ్టీ నిధులో మంథని కాటారం ప్రధాన రహదారి విస్తరణ, పది మీటర్ల వెడల్పుతో కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. కానీ ప్రస్తుతం ఏడు మీటర్ల వెడల్పుతో ఉన్న కల్వర్టులను విస్తరణ చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రహదారి విస్తరణతో వాహనదారులు వేగంగా వస్తున్నారని, కల్వర్టుల సమీపంలోకి రాగానే అవి ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నుంచి భట్టుపల్లి వరకు రహదారి విస్తరణ, కల్వర్టుల నిర్మాణం చేశామని, భట్టుపల్లి సమీపంలోని వాగుపై వంతెన నిర్మించి అద్భుతంగా చేశామన్నారు. అలాగే గాడుదుల గండి, ఎర్రగుట్ట వద్ద రోడ్డును వెడల్పు చేయించామని, అప్పటి ఆర్అండ్‌బీ అధికారి చందూలాల్ స్వయంగా పర్యవేక్షించి పనులు చేయించారని కొనియాడారు. నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తే ఎలాంటి అభివ ృద్ధి జరుగుతుందో చేసి చూపించామన్నారు. గతంలో ఇరుకు కల్వర్టుతో ఓ కారు ప్రమాదానికి గురైన సంఘటనతోనే తాము ప్రత్యేక చొరవ తీసుకుని కల్వర్టులను వెడల్పు చేయించామన్నారు. అయితే గతంలో ఐదేండ్లు ప్రతిపక్షంలో నేడు అధికారపక్షంలో మంత్రిగా ఉండి ఏనాడు మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనిచేయాలేదన్నారు. తాము అధికారంలో ఉండికూడా ప్రతిపక్ష పాత్ర పోషించామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లామన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా తాము సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమాజానికి నాలుగు స్థంభాలైన మీడియా, ప్రజాప్రతినిదులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే సమాజం బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు సైతం ప్రతి సమస్యను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అది మీడియా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో క్రైమ్ రేటు తగ్గుదల

**మహిళల భద్రతకు ప్రాధాన్యం.. సైబర్ నేరాలపై సాంకేతిక నిఘా**
**శాంతి, భద్రతల పరిరక్షణలో రామగుండం పోలీస్ ముందంజ**
**కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాల శాతం గణనీయంగా తగ్గిందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు కమిషనరేట్ పరిధిలోకి వస్తున్నాయని గుర్తుచేశారు. పోలీసు శాఖ సమన్వయంతో, విభాగాల మధ్య సమగ్ర చర్యల వల్లే క్రైమ్ నియంత్రణ సాధ్యమైందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిగా శాంతియుత వాతావరణంలో నిర్వహించగలగడం కమిషనరేట్‌కు పెద్ద విజయమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు రౌడీషీటర్లపై కఠిన నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్పడేవారిపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.కేంద్ర కమిటీ స్థాయిలో ఉన్న మావోయిస్టులు లొంగివచ్చిన విషయం రాష్ట్రానికి, ముఖ్యంగా రామగుండం కమిషనరేట్‌కు గర్వకారణమని ఆయన అన్నారు. ప్రభుత్వ పునరావాస విధానాలు సక్రమంగా అమలవడం, పోలీస్ శాఖ ప్రజలతో మమేకం కావడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణలో రామగుండం పోలీస్ యంత్రాంగం ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అదే విధంగా సైబర్ నేరాలను అరికట్టేందుకు అత్యాధునిక టెక్నాలజీ, డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో నమోదైన రాబరీ, బ్యాంకు దోపిడీ కేసులను విజయవంతంగా ఛేదించి భారీ మొత్తంలో బంగారం, వెండి, నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.మహిళల భద్రతను అత్యంత ప్రాముఖ్యంగా తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. ఇందుకోసం షీ టీమ్స్, హెల్ప్ డెస్కులు, విశేష పహారా బ ృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాలలో ప్రత్యేకంగా పహారా కొనసాగుతోందని చెప్పారు. మహిళలు భయపడకుండా, ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని కోరారు.ప్రజల భాగస్వామ్యం లేకుండా శాంతిభద్రతలు కాపాడటం సాధ్యం కాదని, పోలీసులు, ప్రజల మధ్య విశ్వాసం పెరిగిందని అంబర్ కిషోర్ ఝా అన్నారు. నేర సమాచారం అందించేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ప్రజా రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మరింత బలమైన పోలీస్ వ్యవస్థను నిర్మించేందుకు క ృషి చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## మట్టిలో పుట్టిన కథతో 'కొత్త సినిమా'.. ఫస్ట్ లుక్ ఆవిష్కరణ



**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):** అజార్ సినీ ఏరినా బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'కొత్త సినిమా' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పూర్తిగా స్థానిక ప్రతిభతో రూపొందుతున్న ఈ చిత్రానికి అజార్ దర్శకుడు. గత కొన్ని సంవత్సరాలుగా యువ ప్రతిభకు నటనలో శిక్షణ ఇస్తూ, పెద్ద హీరోలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో వారిని తీర్చిదిద్ది ఈ సినిమాను తెరకెక్కించినట్టు అజార్ తెలిపారు. ఈ సినిమా చెన్నై%--%హైదరాబాద్‌లకు వెళ్లకుండా పూర్తిగా ఇక్కడి నేల, ఇక్కడి మనుషులతో తీశామని చెప్పారు.ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ .కొత్త వారిని ప్రోత్సహిస్తూ అజార్ చేసిన ఈ ప్రయత్నం అభినందనీయము. ఈ సినిమా యూనిట్‌కు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.దర్శకుడు అజార్ మాట్లాడుతూ..ఈ కథ మట్టిలో పుట్టిన కథ. అందుకే మట్టి మనుషులతో చేసిన సినిమా ఇది. నటీనటులంతా కొత్తవాళ్లే. వారికి సంవత్సరాలుగా శిక్షణ ఇచ్చి, కథకు తగ్గట్టుగా తీర్చిదిద్దాని వెల్లడించారు.పోస్టర్ పై కనిపించినబాహుబలి సినిమా అందరూ తీయలేరు%ా% కానీ ఎవరి సినిమా వాళ్లకే బాహుబలే'అనే లైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విడుదలకు ముందురానే ఈ సినిమా ఆసక్తిని రేపుతోంది. కొత్త ప్రతిభతో వస్తున్న 'కొత్త సినిమా' ప్రేక్షకుల్లో ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.



## వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రూ.45 కోట్లతో సమీకృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27:(నినాదం)** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవా డికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగా ణ, గృహ నిర్మాణం, సమాచార శా ఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదు లాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత ప్రభు త్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడు తూ.. ప్రజా పాలనను మరింత చే రువ చేసేందుకు ప్రభుత్వం కట్టు బ డి ఉందన్నారు. ముఖ్యంగా ఇంది రమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభు త్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలి పారు. ఇప్పటికే ఏదులాపురం ము న్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూ రు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామ ని ఆయన ప్రకటించారు. ఇల్లు ని ర్మించుకునే వారు పునాది దశ నుం చి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అం చెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం ఉండ దని భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉ ండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీక ృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడ క్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమా రు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయా సలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రా తిపదికన కేవలం 8 నుండి 9 నెల ల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఏదులాపురం మున్సిపాలి టీ అభివ ృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రా బోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపా లిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపి ణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లి ళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నా రాయణ, మద్దినేని బేబీ స్వర్ణకు మారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణల దార్శనికుడు.. కొండూరు

**దేశానికి ఆదర్శం కరీంనగర్ డిసిసిబి**


**20 ఏళ్లుగా బ్యాంక్ అభివృద్ధికి మార్గదర్శకత్వం**

**8100 కోట్లకు పైగా బిజినెస్**

**కోపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో చెరగని ముద్ర**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** సమర్థ నాయకత్వం అంటే మాటలు కాదు.. ఫలితాలు సంస్కరణలను కేవలం ఆలోచనలకే కాకుండా ఆచరణగా మార్చి నష్టాల్లో కూరుకుపోయిన సంస్థకు లాభాల బాట పట్టించిన దార్శనికుడు కొండూరు రవీందర్ రావు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మకమైన బీజాలు వేయడమే కాకుండా దేశం గర్వించే విధంగా కరీంనగర్ డిసిసిబి బ్యాంకును తీర్చిదిద్దిన కార్యసాధకుడు అన్నారు. 20 సంవత్సరాల పాటు చైర్మన్ గా ఉంటూ అంచలంచలుగా నష్టాల్లో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకు ను లాభాల బాట పట్టించి ప్రస్తుతం 119.31 ఒక కోట్ల లాభాలతో దేశానికి ఆదర్శంగా నిలిచింది. 2005 సంవత్సరంలో 57.91 కోట్ల నష్టాల ఊబిలో ఉన్న డి సి సి బి బ్యాంకు ను కొండూరి రవీందర్రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి క్రమశిక్షణ పారదర్శకత ఆధునీకరణ అనే లక్ష్యాలతో ముందుకు పోతూ అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు కొనసాగించినట్లు వెల్లడించారు. 2011 నుండి లాభాల బాటలో నడుస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 119.31 కోట్ల లాభాలతో సంస్థను ముందుకొని తీసుకొని వెళ్లారని తెలిపారు. 20 సంవత్సరాలుగా రైతులకు ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ పేదల గుండెలో గుడి కట్టుకున్న దైవంగా మారి వారి అభ్యున్నతికి పాటుపడడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన మహనీయుడుగా మారి కొండూరు రవీందర్ రావు వారి పాలిట వరప్రదాయనిగా ఉన్నాడనడంలో అనడంలో అతిశయోక్తి లేదన్నారు. 29 బ్రాంచీలు మాత్రమే ఉన్న కోఆపరేటివ్ సంస్థలు కాస్త నేడు 71 బ్రాంచీలుగా మారి 500 మందికి పైగా సిబ్బంది పని చేస్తున్నారంటే అది అంతా కూడా కొండూరి రవీందర్రావు చేసిన సేవ ఘనత అని కొనియాడారు. బ్యాంకింగ్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు పోతూ కరీంనగర్ డిసిసిబి బ్యాంకులో తొలి కంప్యూటర్ వ్యవస్థగా మార్చిన వ్యక్తి కొండూరు అని వ్యక్తపరిచారు. ప్రాథమిక సహకార సంఘం సొసైటీలో ప్రస్తుతం బ్యాంకింగ్ లో చేస్తున్న సేవలకు దీటుగా పనిచేస్తున్నాయి అని ప్రతి ఒక్కరు కితాబ్ ఇవ్వడంతో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



**అవార్డులు...**

కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో విశేషమైన కృషి చేసినందుకు గాను 2022 ఉత్తమ దశాబ్ద డీసిసి గా అవార్డు అందుకున్నారు.

2017 నుండి 2024 లో అఖిలభారత ఉత్తమ పనితీరు అవార్డుతో పాటు 2024లో ఐకానిక్ లీడర్షిప్ అవార్డు అందుకొని ఉత్తమ చైర్మన్గా ప్రశంసలు అందుకున్నారు. ఎంతోమంది రాజకీయ ప్రముఖుల నుండి బ్యాంకింగ్ రంగంలో నిష్ణాతులైన ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు అవార్డులు అందుకొని అందరి నోటా కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ పేరు వినబడేలా తెలియజేసిన కార్యదీక్షపరుడు. 20 సంవత్సరాలుగా సహకార బ్యాంకును దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచి శిల్పిగా కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ చైర్మన్ పేరు పొందారు కొండూరు రవీందర్రావు. కొండూరు రవీందర్రావు బ్యాంకింగ్ రంగంలో, సొసైటీల పటిష్టత కోసం చేసిన సేవలు వెల కట్టలేనివి...

**కొండూరి రవీందర్ రావుకు ఘనంగా ఆత్మీయ సన్మానం**

కేడీసీసీ బ్యాంకు చైర్మన్ గా విశిష్ట సేవలు అందించిన రవీందర్ రావు కు శనివారం కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్ లో రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తోపాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ నాయకులు కేడీసీసీ బ్యాంకు సిబ్బంది డైరెక్టర్లు చైర్మన్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా**

**జీవో 252ను సవరించాలని కలెక్టర్‌కు వినతి**

**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యా యం జరిగే ప్రమాదం ఉందని,అటు వంటి జీవోను తక్షణమే సవరించా లని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖ మ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధిం చి జారీ చేసిన జీవో 252 ను సవ రించాలని పాత జీవోను కొనసాగిం చాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె (టి జే ఎఫ్) ఖమ్మం జి ల్లా కమిటీ ఆధ్వర్యంలో



ధర్నా నిర్వ హించటం జరిగింది. ఈ సందర్భం గా యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి చిర్రా రవి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల జారీ చేసిన జీవో ఫలితంగా రాష్ట్రం లో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్ర మాదం ఉందని, పాత జీవో వల్ల వే లాదిమంది జర్నలిస్టులకు అక్రిడే షన్లు సక్రమంగా అందాయ అని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయా లు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు.గతంలో అమ లులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాం డెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టు లు, 4



కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్య ను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు త గ్గించడం బాధాకరం అన్నారు.జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రిక లు, శాటిలైట్ ఛానల్లకు కోత విధిం చడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటే షన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జి ల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మా త్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు.ఈ సందర్భం గా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వ నం నాగయ్య, ప్రశాంతి రెడ్డి, కె .హ రీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసం తృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభు త్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవ కాశం ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరి గింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మంద టివెంకటరమణ,కెమెరామెన్ అసో సియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలి స్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పానకాల రావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, నరేష్ ,రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీని వాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీం దర్, వి5యాదగిరి, హుస్సేన్, శం కర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అ ప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మ హేష్, సుధాకర్, తదితరులు పాల్గొ న్నారు.

# సంక్రాంతికి సందడి చేయనున్న చిరు, వెంకీ

## ఆర్ యూ రెడీ సాంగ్ ప్రోమో విడుదల

NINADAM CINEMA



'ఆర్ యూ రెడీ' అంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు అగ్రకథానాయకులు చిరంజీవి, వెంకటేశ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. వెంకటేశ్ అతిథిపాత్రలో సందడి చేయనున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా 'ఆర్ యూ రెడీ' అంటూ సాగే పాట ప్రోమోను తాజాగా విడుదల చేశారు. ఈ పూర్తిపాట డిసెంబర్ 30న రానుంది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి స్టెప్పేస్తే.. థియేటర్లలో ప్రేక్షకుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడా అపురూప ఘట్టాన్ని 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంతో తెరపై చూపించనున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఆయన దర్శకత్వంలో చిరంజీవి - నయనతార జంటగా నటించిన ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించారు. వెంకటేశ్ ప్రత్యేక పాత్ర పోషించారు. ఇందులో చిరు - వెంకీ కలయికలో ఓ పాట తెరకెక్కించినట్లు ఇప్పటికే తెలిపారు. ఇప్పుడా 'మెగా విక్టరీ మాస్ గీతం'ను ఈనెల 30న బయటకు వదలనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. అందులో చిరంజీవి, వెంకటేశ్ స్టైలిష్ లుక్స్‌లో.. హుషారుగా స్టెప్పేస్తూ కనిపించారు. ఈ వినోదాత్మక కుటుంబ కథా చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 12న థియేటర్లలోకి రానుంది. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## సల్మాన్ బర్త్‌డే.. చిరు స్పెషల్ విషెస్

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ శనివారం 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా అతడికి సినీ, క్రీడా. రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఇక సల్మాన్ బర్త్‌డేను పురస్కరించుకుని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. సల్మాన్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ చిరంజీవి ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. నా ప్రియమైన సోదరుడు సల్మాన్ ఖాన్‌కు 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. సల్లూ భాయ్, ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్న నీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఏడాది నీకు అపారమైన ఆనందాన్ని, ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నిన్ను స్నేహితుడని పిలవడం మా లాంటి వారికి దక్కిన అదృష్టం. నీవు మరెన్నో విజయాలు అందుకోవాలి. ఈ రోజంతా సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అంటూ చిరంజీవి రాసుకోచ్చాడు. గతంలో చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' సినిమాలో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే.



## ఛాంపియన్ ప్రతి ఒక్కరూ మెచ్చే సినిమా



కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా 'ఛాంపియన్ అన్నారు హీరో రోషన్. ఈ చిత్రం యదార్థగాధలకు ప్రతిరూపం అన్నారు. రోషన్,. అనస్వర రాజన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. స్వప్న దత్, జీకే మోహన్, జెమినీ కిరణ్ నిర్మించారు. నందమూరి కల్యాణ్ చక్రవర్తి ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. 'ఛాంపియన్' నాకెంతో ప్రత్యేకమైన సినిమా అన్నారు హీరో రోషన్. 'ఇది పిల్లలతో కలిసి చూడాల్సిన చిత్రం. ఇది ప్రతి ఒక్కరికీ నచ్చింది' అన్నారు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. ఈ కార్యక్రమంలో నందమూరి కల్యాణ్ చక్రవర్తి, స్వప్న దత్, జెమినీ కిరణ్, జీకే మోహన్, అనస్వర రాజన్, మిక్కీ జే మేయర్, రచ్చ రవి, సంజయ్ బలగం, యశ్ తదితరులు పాల్గొన్నారు.

## సహానా..సహానా సాంగ్ కొత్తగా చూపారు

రాజాసాబ్ సాంగ్‌పై నిధి అగర్వాల్ ప్రభాస్‌తో కలిసి 'ది రాజాసాబ్' అంటూ సందడి చేసేందుకు నిధి అగర్వాల్ సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 9న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా నిధి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.రాజాసాబ్ విడుదలయ్యాక నా అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి చెబుతాను. తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. ఇతర భాషల్లోనూ కొన్నిటికి సైన్ చేశా. 2026 మొత్తం బిజీనే. నాకు ఓటీటీ సినిమాలంటే ఇష్టం. డైరెక్ట్ ఓటీటీ ప్రాజెక్ట్‌లు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నా. మంచి కథ ఉంటే కచ్చితంగా చేస్తా. 2025లో రెండు ప్రత్యేక అనుభవాలు ఉన్నాయి. రాజాసాబ్ షూటింగ్, 'హరి హర వీరమల్లు' ప్రచార సమయంలో పవన్ నన్ను ప్రశంసించడం ఎప్పటికీ మర్చిపోలేనని నిధి చెప్పారు. ఇకపోతే రాజాసాబ్‌లో ఈ సినిమాలో ప్రతిఒక్కరి పాత్రకు ప్రాధాన్యం ఉంది. ప్రభాస్ 6.2 అడుగులు, నేను 5.7 అడుగులు.. ఆయన హైట్‌ను బ్యాలెన్స్ చేయడం కోసం పెద్ద హీల్స్ వేసుకుని యాపిల్ బాక్స్‌లపై నిల్చున్నా. సహనా సహనా సాంగ్‌ను స్క్రీన్‌పై కొత్తగా చూస్తారు. కాస్ట్యూమ్స్ చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తాయి. నిర్మాత ఏ విషయంలోనూ రాజీ పడలేదు. తెర పైనే కాదు.. నిజజీవితంలోనూ ప్రభాస్ స్వీట్ పర్సన్. నా కెరీర్‌లో అంత మంచి వ్యక్తిని చూడలేదు. ఆయన అతిథి మర్యాదల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇంటి నుంచి భోజనం తెప్పిస్తారు. నేను విరామ సమయంలో కుటుంబంతో గడుపుతాను. ధ్యానం చేసుకుంటా. సామాజిక సేవ కూడా చేస్తాను. కానీ, దాని గురించి బయటకు చెప్పడం నాకు ఇష్టం లేదు. విదేశాల్లో షూటింగ్‌కు వెళ్లినప్పుడు చిన్న గ్యాస్ సిలిండర్ వెంట తీసుకెళ్తాను. ప్రతిరోజు టిఫిన్, డిన్నర్ నేనే వండుకుంటాను అని వెల్లడించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787